RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 105 ISSUE NO : 105 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం,అక్టోబర్,14,2025 Tuesday,October,14,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## అమల్లోకి గాజా ఒప్పందం

### బందీలను విడిచి పెట్టిన

# హమాస్

### తొలివిడతలో ఏడుగురిని రెడ్‌క్రాస్‌కు అప్పగింత

న్యూఢిల్లీ,అక్టోబర్13 : గాజా శాంతి ఒప్పందం ప్రక్రియ మొదలయ్యింది. బందీల విడుదలను ప్రారంభించాయి. ఈ క్రమంలో దాదాపు రెండేళ్లుగా హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారికి సోమవారం విముక్తి లభించింది. తొలి దశలో భాగంగా ఏడుగురు బందీలను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఖాన్ యూనిస్ నుంచి వారిని తీసుకుని రెడ్‌క్రాస్ వాహనశ్రేణి ఇజ్రాయెల్‌కు బయల్దేరింది. బందీలు విడుదల వడంతో వారి కుటుంబ సభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. మిగతా బందీలను కూడా హమాస్ విడిచిపెట్టనుంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది.



### వీరభద్ర సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన

# సోనియా గాంధీ

సిమ్లా: కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఆ రాష్ట్రానికి ఆరుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత వీరభద్ర సింగ్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. కుమార్తె ప్రియాంక గాంధీ కూడా సోనియా వెంట ఉన్నారు. ఆదివారం సిమ్లాలోని రిడ్జ్ గ్రౌండ్‌లో వీరభద్రసింగ్ విగ్రహాన్ని సోనియా గాంధీ ఆవిష్కరించారు. ప్రియాంక గాంధీ, వీరభద్ర సింగ్ భార్య, కుమారుడు హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఇతర కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రియాంక గాంధీ ప్రసంగించారు. వీరభద్ర సింగ్‌ను 'హిమాచల్ ఆత్మ'గా అభివర్ణించారు.




### మోగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల

# నగారా..

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ!

- జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల
- నేటి నుంచి ఈ నెల 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ
- షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్లకు ఏర్పాట్ల పూర్తి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినా, అభ్యర్థి భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి

హైదరాబాద్, తెలంగాణ దిశ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజ కవర్గంలో రాజకీయ వేడి మొదలైంది. ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రధాన పార్టీలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటు న్నాయి. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల హడావుడి అధికారికంగా మొదలైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 13 నుంచి 21వ తేదీ వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు. 22న నామినే షన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 24వ తేదీని చివరి గడువుగా నిర్ణయించారు. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 16 నాటికి ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగుస్తుందని అధికారులు తెలిపారు. ఈ ఉప ఎన్నికకు సంబంధించి షేక్‌పేట ఎమ్మార్వో కార్యాల యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణం గా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని..

హైదరాబాద్, తెలంగాణ దిశ : రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీ రు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు.





### సంక్షేమహాస్టళ్లకు

# సత్వర చికిత్స

- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష



### ఈ ఏడాది మరింత

# చలి!

## డిసెంబర్ నుంచి లానినా ప్రభావం

హైదరాబాద్, తెలంగాణ దిశ : వాయవ్య దిశ నుంచి వీచే చలిగాలులతో ఈఏడాది చలికాలం ఉష్ణోగ్రతలు 20డిగ్రీల కంటే తకువగా నమోదయ్యే అవకా శం ఉన్నదనిఅంచనా వేసినట్టు వాతావరణ శాస్త్ర వేత్తలు తెలిపారు. శీతల పరిస్థితులకు కారణమయ్యే లానినా తిరిగి రావడంతో ఈ సీజన్ మరింత తీవ్రమవుతుందని పేర్కొన్నారు. 2025 చివరినా టికి లానినా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నదని వెల్లడించారు. దీని వల్ల సాధారణం కంటే తకువ ఉష్ణోగ్రతలు, ఎకువగా చలిగాలులు సంభవించవచ్చని వెల్లడించారు. ఈ సహజ వాతావరణ మార్పు గత ఆరేండ్లల్లో ఏర్పడటం ఐదోసారి అని తెలిపారు.



### ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు

# కూలగొట్టడమా..?

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

హైదరాబాద్, : ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. రహమత్‌నగర్ ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క సీటు ఇవ్వకుండా కేసీఆర్‌కు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోయిండ్రు అన్నారు. ఎంతో మంది నిరుపేద, గరీబోళ్లను రోడ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిందని.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయన్నారు.




### జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో సిట్టింగ్ సీటును గెలుపొందడానికి కలిసికట్టుగా

# కేటీఆర్, హరీష్

హైదరాబాద్, తెలంగాణ దిశ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫి కేషన్ జారీచేసిన నేపథ్యంలో హైదరా బాద్‌లో రాజకీయం వేడిక్కింది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలో సిట్టింగ్ సీటును గెలుపొందడం బీఆర్ఎస్ పార్టీకి కీలకంగా మార డంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు రంగంలోకి దిగారు. గతంలో ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ వంటి ఎన్నికల్లో ఎవరికి వారుగా బాధ్యత నిర్వర్తించిన కేటీఆర్, హరీశ్‌రావు ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కలిసి కట్టుగా వ్యూహరచన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి పుంజుకో వడంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కీలకంగా మారనుంద ని భావిస్తున్న నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు ఈ ఎన్నికపై ప్రత్యేకంగా దృష్టి సారించారుఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ సమన్వయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ వ్యవహారాలను చక్కబెడుతూ, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తు న్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకునేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నారు. జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండాను ఎగురవేసేందుకు పకడ్బందీగా ప్లాన్ చేస్తున్నారు.అయితే అధి కారం కోల్పోయాక పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు, క్యాడర్‌లో నెలకొన్న నైరాశ్యాన్ని పటా పంచలు చేసేందుకు వారు కలిసి ముందడుగు వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను సమష్టిగా పంచుకోవడం ద్వారా అటు కార్యకర్తలకు,

మంథని, తెలంగాణ దిశ : సరస్వతి నిలయ ంగా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో రామగిరి, కమాన్పూర్, మంథని, ముత్తారం మండలాలకు సంబంధించి 87 మంది లబ్ధిదా రులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, 38 మంది లబ్ధిదా రులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం..



### సరస్వతి నిలయంగా

# మంథని అభివృద్ధి

- -రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- -45 కోట్లతో మంథని కి నూతన ఏ.టి.సి మంజూరు
- -కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల మంజూరు
- -మంథని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

# ఓటు చోరీతో ప్రజల భవిష్యత్తు చోరీ

### - మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్











**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (తెలంగాణ దిశ) :**ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ఓటు చోరీ నిరోధక కార్యక్రమాన్ని చేపట్టిందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం గాజుల రామారం సత్యగౌరి కన్వెన్షన్ లో ఓటు చోరీ కార్యక్రమంపై సంతకాల సేకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజ్, కార్యదర్శి విశ్వనాథన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఓటు చోరి సంతకాల ప్రచార సమావేశం నిర్వహించి ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమేనని నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పించారు. సేకరించారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జరుగుతున్న అక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ఓటు హక్కు విలువను తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఇది చారిత్రక అడుగు అవుతుందని ఆయన అన్నారు. "ప్రజల ఓటు హక్కు పవిత్రమైనదని, దానిని దొంగిలిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో అధికారంలో ఉన్న శక్తులు అధికార దుర్వినియోగంతో ప్రజల నిర్ణయాన్ని తిరగరాస్తున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతుతో ఎదుర్కొంటుందన్నారు. ఇందు కోసం బూత్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపులు, బోగస్ ఓటింగ్, డబ్బు, మద్యం పంపిణీ వంటి చర్యలపై నిఘా ఉంచాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. ప్రజలకు ఓట్ చోరీపై అవగాహన కల్పించడానికి అవసరమైతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. "ఓటు చోరీ అంటే ప్రజల భవిష్యత్తును చోరీ చేయడం వంటిదేనన్నారు.

ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఒక్కరి ఓటును రక్షించడం ఎన్నికల కమిషన్ బాధ్యత అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని చర్యలను అడ్డుకుంటున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి అండగా మనందరం ఉండాలని కోరారు. ప్రజాసౌమ్య దేశంలో ఓటు హక్కు బలమైన శక్తి.. ఆ శక్తిని అంతం చేయడం ఎవరితరం కాదన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ధృఢ సంకల్పంతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతవకలు జరగకుండా ఉండేందుకు దేశం నలుమూలల ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. "ఓటు మా హక్కు, దాన్ని రక్షిద్దాం" అంటూ నినాదాలు చేశారు. అనంతరం సంతకాల సేకరణలో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ తో పాటు నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఓటు చోరిపై అవగాహన కల్పించారు.

### ఘనంగా తెలంగాణ ఉద్యమ జేఏసీ మాజీ కన్వీనర్

### దొమ్మాటి కిరణ్ కుమార్ రావు

## జన్మదిన వేడుకలు



**కాప్రా,అక్టోబర్ 13, (తెలంగాణ దిశ) :**తెలంగాణ ఉద్యమ జేఏసీ మాజీ కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు దొమ్మాటి కిరణ్ కుమార్ రావుజన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ స ందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం కిరణ్ కుమార్ రావును ఘనంగా సన్మానించారు. స్వీటు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు ఆయనకుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోదండ రాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అన్ని జిల్లాల్లోటీ జేఏసి నిరాహార దీక్షలు, రాస్తారోకో వంట వార్పు తదితర ఆందోళన కార్యక్రమాలలో దొమ్మాటి కిరణ్ కుమార్ రావు చురుకుగా పాల్గొన్నా రని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై అనేక రకాల నిరసన కార్యక్రమాల ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు.

## పదవి ఎవరికి ఇచ్చినా కష్టపడి పని చేయాలి : అంజలి నింబాల్కర్

### - డిసిసి అధ్యక్షుని నియామకం కోసం అభిప్రాయాల సేకరణ






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, (తెలంగాణ దిశ) :**కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష పదవి పార్టీ అధిష్టానం ఎవరికి కట్టబెట్టిన జిల్లాలో పార్టీని మరింత పటిష్టపరిచేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి, జిల్లా పరిశీలకురాలు అంజలి నింబాల్కర్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం అంతాయిపల్లి ఎస్ఎన్ఆర్ వేద కన్వెన్షన్ లో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడి నియామకం కోసం నాయకులు, కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుల నియామకం కోసం పలువురు నాయకుల నుంచి బయోడేటాలను పరిశీలనకు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పలువురు నాయకులు, కార్యకర్తలతో వ్యక్తిగతంగా అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అంజలి నింబాల్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ పరిశీలకురాలు సింగపురం ఇందిర, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, టీపీసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీతతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తివంతమైన సాధనం

### - నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో సమాచార హక్కు చట్టం వార్షికోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**కీసర, అక్టోబర్13, (తెలంగాణ దిశ) :**సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తివంతమైన సాధనమని నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్లు ఎస్. భాస్కర్ రెడ్డి, ఎన్ వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మారుతి గార్డెన్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల సమాచార హక్కు చట్టం వార్షికోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, పాలనపై ప్రజలకు పూర్తి సమాచారం అందించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. పారదర్శక పాలనను సాధించేందుకు ప్రతి పౌరుడు ఈ హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల్లో సమాచార హక్కు చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై పలువులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. పౌరులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టంపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. హెల్ప్‌లైన్ నెంబర్లు, దరఖాస్తు ప్రక్రియలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్లు బి. నారాయణ రెడ్డి, ఎ. వెంకటేశం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, బి. సురేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సాయి రాజ్, సానిటరీ ఇన్ స్పెక్టర్ ఎ. బాబు, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, సిసిఆర్. నిఖిలేశ్వర్, స్థానిక వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజుల రామారం పరిధిలోని దేవేందర్ నగర్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ మైనార్టీ నాయకులు అఫ్జల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు. పౌరులకు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గొంగుల అంజలి యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎండి. లాయక్, అలేటి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రావు, అజయ్, షఫీ, గఫ్ఫర్, రెహానా బేగమ్, కౌసల్య, అజామ్, జమీర్, మహేష్, ఖాజా, రవి చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులుగా వివిఎస్ఎన్ సత్యనారాయణ (నాగు) ఎన్నిక





**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 13, (తెలంగాణ దిశ):** ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు హెూరాహెూరీగా జరిగాయి. ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షులుగా వివిఎస్ఎన్ సత్యనారాయణ (నాగు) తన సమీప ప్రత్యర్థిపై 69 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి (49) ఓట్లు, సిహెచ్. రాజిరెడ్డి (24) జి. రమేష్ (56) ఓట్ల మెజారిటీతో తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా జి. సద్గుణ చారి (50) ఓట్లు, సంయుక్త కార్యదర్శిగా కె. చంద్ర రెడ్డి (70), ఎం. శశిధర్ రావు (47), బి నరసింహారెడ్డి 63 ఓట్ల మెజారిటీతో తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. కోశాధికారిగా సిహెచ్. కృష్ణారెడ్డి 64 ఓట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి పై విజయం సాధించారు. ఆదివారం రాత్రి ఎన్నికల ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కాలనీ అసోసియేషన్ నాయకులను అభినందించారు. రాజకీయాలకతీతంగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు నాగు మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనను రెండుసార్లు ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం కాలనీ అధ్యక్షునిగా గెలిపించిన కాలనీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## నందనవనం కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13, (తెలంగాణ దిశ) :**నిజాంపేట్ బాచుపల్లి 19వ డివిజన్ పరిధిలోని నందనవనం కాలనీలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హనుమంత్ రెడ్డి సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీలో రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తమయం అయిందని దీంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు గత నెల ఈ విషయాన్ని హనుమంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన మున్సిపల్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించారు. దీంతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, రాజేందర్, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# గేమ్ ఛేంజర్ గా జీఎస్టీ సంస్కరణ

పెద్ద నోట్ల రద్దు, కరోనా పీడ దినాలు.. ఇలా అనేక సందర్భాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అలా ప్రసంగించిన ప్రతి సందర్భంలోనూ సంచలన విషయాలను పంచుకున్నారు. ఆవిషయాలన్నీ జాతిని జాగృతం చేసే దిశగా నడిచాయి. విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. తాజాగా నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి కూడా సంచలన విషయాలను పంచుకున్నారు.అమెరికా హెచ్ వన్ బీ వీసాల మీద తీసుకున్న నిర్ణయం.. ఓట్ చోరీ.. నేపాల్ దేశంలో ఆందోళనలు.. ఇన్ని పరిణామల మధ్య నరేంద్ర మోడీ ఏదో ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తారని.. సంచలన విషయాలను ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సంచలన విషయాలను వెల్లడించారు.. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశంలో కూడా నేపాల్ మాదిరిగానే జెడ్ జనరేషన్ ఉద్యమం వస్తుందని వ్యాఖ్యానించారు . ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఏ క్షణమైనా సరే మనదేశంలో పెను ప్రకంపనలు చోటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మాటలు ఏ రాజకీయ నాయకుడు అన్నా పెద్దగా పట్టింపు ఉండేది కాదు. రాహుల్ గాంధీ ఈమాటలు అనడంతో సాధారణంగానే చర్చ మొదలైంది. దీనిపై బీజేపీ కూడా ఘాటుగానే స్పందించినప్పటికీ.. మోడీ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దేశంలో నవరాత్రి ఉత్సవాలు మొదలవుతున్నాయి. దాంతోపాటు జీఎస్టీ బచత్ ఉత్సవం కూడా మొదలవుతుంది. ఐదు శాతం, 18% జిఎస్టి స్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయి. దీంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఈ సంస్కరణ భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది. ఆత్మనిర్బర్ దిశగా ఇది కీలకమైన ముందడుగు. గతంలో ప్రతి చోట రకరకాల పన్నులు విధించేవారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవారు. ప్రజలను గందరగోళం నుంచి బయటపడడానికి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. వన్ నేషన్ వన్ టాక్స్ స్వప్నం సాకారం అయింది. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఈ సంస్కరణలు తోడ్పడతాయి. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని నెక్స్ట్ జెన్ జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతుందని" నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ జనరేషన్ జెడ్ తరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వారిలో నేపాల్ తరహాలో ఉద్రేకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మాత్రం అలాంటివి చేయకుండా ఈ జనరేషన్ కు జీఎస్టీ మార్పుల వల్ల లాభం జరుగుతుందని పేర్కొన్నారు. యువత వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని.. వారి కోసం ఏమైనా చేస్తామని ప్రకటించారు. తద్వారా రాహుల్ గాంధీ ఆశలపై నీళ్లు చల్లారు నరేంద్ర మోడీ.జీఎస్టీ స్వరూపంతో కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై స్టాండర్డ్ , మెరిట్ పేరుతో జీఎస్టీలో రెండే శ్లాబులు ఉంటాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు అమల్లోకి వచ్చాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులు-సిగరెట్లపై ప్రత్యేకంగా 40 శాతం స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత, ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ రేట్లలో కొత్త మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఇన్సూరెన్స్ రంగానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అన్ని రకాల హెల్త్, లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుంది బీమా రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు కాకపోవచ్చనే అంచనాలూ లేకపోలేదు. రాష్ట్రాల ఆదాయాన్ని 14 శాతం పెంచి, రక్షించాలని జీఎస్టీ విధానాన్ని రూపొందించగా.. గత అయిదేళ్లలో రాష్ట్రాలు రూ.63,265 కోట్లు అదనంగా పొందాయని తెలిపింది. జీఎస్టీ ఆదాయం పెంచుకోవడం ద్వారా ప్రతి రూ.100 జీఎస్టీలో రాష్ట్రాలకు దాదాపు రూ.70.5 వస్తున్నట్లు వివరించింది. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడు రాష్ట్రాలకు అయిదేళ్ల వ్యవధిలో 14 శాతం వార్షిక ఆదాయ పెరుగుదలకు హామీ ఇచ్చారు. విలాస వస్తువులు, హానికర ఉత్పత్తులపై సెస్ వసూలు చేసి, ఆదాయ లోటును భర్తీ చేస్తామనీ పేర్కొన్నారు. కానీ, కరోనా మహమ్మారి కారణంగా ఆదాయ లోటు పెరిగింది. కేంద్రం రూ.2.69 లక్షల కోట్ల రుణాలు తీసుకుని, ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు అందించింది. మొత్తంగా రాష్ట్రాలు రూ.9.14 లక్షల కోట్ల పరిహారం పొందాయి. ఇది హామీ ఇచ్చిన మొత్తంతో పోలిస్తే రూ.63,265 కోట్లు అధికమని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది.2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రాలు జీఎస్టీ పేరంగా నికర ఆదాయంతోనే ఉంటాయని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. 9.5 శాతం నికర జీఎస్టీ రేటుతో అదనంగా రూ.52,000 కోట్ల ఆదాయం వస్తుందని, దీంట్లో రాష్ట్రాలకు, కేంద్రానికి రూ.26,000 కోట్ల చొప్పున వస్తుందని వివరించింది. రాష్ట్రాల వారీగా అంచనాలు కూడా నివేదికలో పేర్కొంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ అంచనా ఆదాయం రూ.35,863 కోట్లుగా ఉండగా, జీఎస్టీ సవరణ అనంతరం రూ.52,622 కోట్ల వరకూ ఆదాయం లభిస్తుందని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. అంటే, రూ.16,759 కోట్ల వరకూ ఆదాయం పెరగనుందని పేర్కొంది. తెలంగాణ విషయానికి వస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం రూ.42,075 కోట్లు వచ్చే అవకాశం ఉండగా, సవరణ తర్వాత రూ.8,705 కోట్లు అదనంగా మొత్తం రూ.50,779 కోట్లు రావొచ్చని నివేదిక వెల్లడించింది. మొత్తంగా రూ.లక్ష కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని పేర్కొంది. జీఎస్టీ వ్యవస్థ గిరాకీని పెంచడమే కాకుండా, పన్ను వ్యవస్థను సరళీకరించిందని తెలిపింది.గత ఎనిమిదేళ్ల జీఎస్టీ ఆదాయాన్ని విశ్లేషించినా అంత కంగారు పడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు కూడా పలురకాల పన్నులు ఎత్తేసి.. ఒకటే పన్ను అంటే ఆదాయం తగ్గుతుందని భయపడ్డారని గుర్తుచేశాయి.

# ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు





## ఆరు ఇండ్లకు జిహెచ్ఎంసి నోటీసులు

- ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు
- కబ్జా స్థలాన్ని సందర్శించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- స్థలాన్ని చదును చేసి ఫెన్సింగ్ వేస్తున్నాం : తాహసిల్దార్ సుచరిత






**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 13, (తెలంగాణ దిశ) :** ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. సోమవారం జమ్మిగడ్డలోని 199/1, 376 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను ఈ సందర్భంగా వారు పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలలో వెలుస్తున్న బహుళ అంతస్తుల భవనాలను చూసి అధికారులు ఆశ్చర్య పోయారు. స్థలాన్ని చదును చేసే కార్యక్రమం కొనసాగుతుందని, త్వరలో స్థలానికి ఫెన్సింగ్ వేస్తామని కాప్రా తహసిల్దార్ సుచరిత తెలిపారు. ఇదిలా ఉండగా 199/1, 376 సర్వే నెంబర్ల లోని ప్రభుత్వ స్థలంపై హైడ్రా అధికారులు దృష్టి సారించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు ఇప్పటికే స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ స్థలాలలో యదేచ్ఛగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోలేదని ఆమె అన్నారు. కాప్రా తహసిల్దార్ సుచరిత మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో చేపట్టిన నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 12 గంటల భూమిని స్వాధీనం చేసుకుంటున్నామని తెలిపారు. ఖాళీ స్థలానికి ఈరోజు ఫెన్సింగ్ వేస్తామని తెలిపారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్ (డిసిపి) ఎన్. కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో వెలిసిన ఆరు అక్రమ కట్టడాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సర్వేయర్ మహేందర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడమే

# ఎన్ఎస్ఎస్ లక్ష్యం

విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తమ కళాశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను, ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్యపర్చడంలోను ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి వెల కట్టలేనిది. సమాజంలో ఉన్నవారిని చైతన్యపర్చడంతో పాటు, సమాజ సేవను తమ సేవగా భావించే భావజాలం విద్యార్థి దశ నుంచే అలవాటు చేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు పునాదులు వేసినట్లవుతుంది. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు.

జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీస్ స్కీమ్ ) భారత ప్రభుత్వం చేత 1969 సంవత్సరం ప్రారంభించబడిన యువజన కార్యక్రమం.ఈ పథకాన్ని ప్రారంభించి నేటికీ 57 సంవత్సరాలు. ఇక దీని చరిత్రలోకి పోతే డా. డి.ఎస్. కొఠారి (1964-66) నేతృత్వంలోని విద్యా కమీషన్, విద్య అన్ని దశలలో ఉన్న విద్యార్థులను ఏదో ఒక విధమైన సామాజిక సేవతో ముడిపెట్టాలని సిఫారసు చేసింది. ఏప్రిల్ 1967 సంవత్సరంలో రాష్ట్రాల విద్యాశాఖ మంత్రి వారి సమావేశంలో దీనిని పరిగణనలోకి తీసుకున్నారు. అయితే అప్పటికే విశ్వవిద్యాలయ దశలో, స్వచ్ఛంద ప్రాతిపదికన ఉనికిలో ఉన్న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) లో చేరడానికి విద్యార్థులను అనుమతించాలని, దీనికి ప్రత్యామ్నాయాన్ని నేషనల్ సర్వీస్ స్కీం (ఎన్ఎస్ఎస్) అని పిలువబడే కొత్త కార్యక్రమం రూపంలో వారికి అందించవచ్చని వారు సిఫార్సు చేశారు. 1969 సంవత్సరంలో సెప్టెంబరులో జరిగిన వైస్ చాన్సలర్స్ కాన్ఫరెన్స్ ఈ సిఫారసు ప్రకారంగా,సమస్యను వివరంగా పరిశీలించడానికి వైస్ చాన్సలర్లతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయవచ్చని సూచించారు. భారత ప్రభుత్వ విద్యపై జాతీయ విధానం ప్రకటనలో, పని అనుభవం, జాతీయ సేవ విద్యలో అంతర్భాగంగా ఉండాలని నిర్దేశించబడింది. మే, 1969 సంవత్సరంలో, విద్యా మంత్రిత్వ శాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల ప్రతినిధుల సమావేశం కూడా ఏకగ్రీవంగా 'జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని ప్రకటించింది. పట్టణ విద్యార్థులను గ్రామీణ జీవితానికి పరిచయం చేయడానికి, తద్వారా దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి విద్యార్థి సమాజం చేస్తున్న కృషికి చిహ్నంగా ఉంటుందని జాతీయ సేవా పథకం తీసుకరావడం జరిగింది. 1969 సెప్టెంబరు 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి.రావు 37 విశ్వవిద్యాలయాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కార్యక్రమాన్ని ప్రారంభించి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఈ పథకం అమలుకు సహాయం,సహకారాన్ని అడిగిగారు. విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించవలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధిలోనూ, ఉద్యమాలలోనూ విద్యార్థులు పాలుపంచుకుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లాకపటం తెలియని నిర్మల మనస్కులు వీరు. వీరు కూడా సంఘజీవులే, సంఘంలో భాగస్వాములే, కాబట్టి సంఘసేవ (సోషల్ సర్వీస్) వాళ్ళకి బాధ్యత ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలున్నాయి. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణం. అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికీ ప్రయోజనం వుండాలి- లేదా మనవల్ల మరొకరికి మేలు కలగాలి. ఆ విధంగా పరస్పర సహకారంగా, పరోపకారంగా, మంచిగా మెలగటమే సంఘసేవ.విద్యార్థుల్లో సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే అవకాశాన్ని కల్పించడం ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం. విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవను ప్రోత్సహించేందుకు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఎన్ఎస్ఎస్ కార్యక్రమం రెండు భాగాలుగా విభజించబడింది: సాధారణ కార్యకలాపాలు మరియు ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు. సాధారణ కార్యకలాపాలలో వారంవారీ సమావేశాలు, సమాజ సేవ, సామాజిక సేవా ప్రాజెక్టులు ఉంటాయి. ప్రత్యేక క్యాంపింగ్ కార్యక్రమాలు సాధారణంగా 7 రోజుల పాటు నిర్వహించబడతాయి, ఈ సమయంలో విద్యార్థులు శుభ్రపరచడం, మొక్కల పెంపకం మరియు ఆరోగ్యం, పారిశుద్ధ్య కార్యక్రమాల వంటి సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కళాశాలను పరిశుభ్రంగా వుంచటం- తోటలు పెంచటం- రోడ్లు వెయ్యటం. పరిసర గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామంలో రోడ్లు వేయటం, మురికి వాడలను శుభ్రపరచడం, నిరక్షరాస్యులకి విద్య బోధించడం. ఆరోగ్య సూత్రాలను, వయోజన విద్య ఆవశ్యకతను, జనాభా సమస్య నివారణను ప్రజలకు తెలియజేయడం. వరదలు వచ్చినప్పుడు, అగ్ని ప్రమదాలలోనూ సహాయం చేయడం. ధనవంతుల నుండి విరాళాలు సేకరించి బీదవారికి, అనాథలకు సహాయపడటం. పొదుపు ఆవశ్యకతను, అంటు వ్యాధుల వల్ల వచ్చే అరిష్టాలను అరికట్టే విధానాలను ప్రచారం చేయడం దీని ముఖ్య లక్షణం.

# పాపం..మాజీ డీఎస్పీ నళిని



హైదరాబాద్ : తెలంగాణ ఉధ్యమంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ నళినిగురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వరాష్ట్రం కసం తన ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ఉద్యమంలో పాల్గొన్నందుకు నాటి ప్రభుత్వంసస్పెన్షన్ వేటు వేసింది. తాజాగా నళిని ఆరోగ్యానికి సంబంధించిన విషయం అందరినీ షాక్ కు గురిచేసింది. చావు బతుకుల మధ్య నళిని కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసింది. తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ( వీలునామా/ మరణ వాంగ్మూలం) రాసింది.ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవికగా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది.ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3)రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన రుమాటైడ్ ఆర్థ్రైటీస్ అనే విలక్షణ కీళ్ల జబ్బు రెండు నెలలుగా టైఫాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది.కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను.2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది. నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు. కనుక 30 లోపు ఉండాల్సిన ఖీం ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ,ధ్యానం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి.వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి.నా గతమంతా వ్యధ భరితం. తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి. రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది. సహాయం చేసేవాడు కనిపించక, నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను. మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని, అందులో విశేషమైన కృషి చేస్తూ, యజ్ఞ బ్రహ్మగా వివైపిఎస్ ( వేదయజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి, హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది.ఇలాంటి తరుణంలో నేటి అఓ అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు. నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను. వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది).

# సేంద్రీయ వ్యవసాయం చేస్తే మరో 4 వేలు అదనం



**అదిలాబాద్, తెలంగాణ దిశ :** రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెట్టబడి సాయంగా వివిధ రకాల పథకాల ద్వారా డబ్బులను అందిస్తున్నాయి. అంతే కాకుండా.. పంట నష్టం జరిగితే పరిహారం.. ప్రకృతి వైపరీత్యా ల కారణంగా పంట నష్టపోతే.. బీమాను కల్పిస్తున్నారు. అయితే వ్యవసాయం పంటలకు చీడ పీడల నుంచి రక్షణకు ఎక్కువగా కెమిక ల్స్ ఉపయోగిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా కాకుండా.. రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టానికి పరిహారం, బీమా వంటి పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ.. రైతులు పంటలను తెగుళ్లు, చీడపీడల నుంచి రక్షించుకోవడానికి ఎక్కువగా రసాయన ఎరువులను వాడుతున్నారు. ఈ రసాయనాల వల్ల నేల ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. ప్రభుత్వాలు రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించేందుకు కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా.. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఎకరానికి రూ. 4,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. వీటితో పాటు.. తెలంగాణ రైతులకు రైతు భరోసా, రైతు బీమా? లాంటివి కూడా వర్తించనున్నాయి. ఈ పథకం గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకాన్ని తెలంగాణలో జిల్లాల వారీగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒక్కో జిల్లాలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, ఒక్కో క్లస్టర్‌లో రెండు నుంచి మూడు గ్రామాలను ఎంపిక చేస్తున్నారు. ఒక్కో క్లస్టర్‌లో కనీసం 125 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులకు సహాయం చేయడానికి, ఒక్కో క్లస్టర్ నుంచి ఇద్దరు రైతులను 'కృషి సఖీలు' లేదా 'క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్'గా ఎంపిక చేస్తున్నారు. వీరికి నెలకు రూ. 5,000 వేతనం ఇవ్వనున్నారు. వీరికి శిక్షణ ఇవ్వడానికి మాస్టర్ ట్రైనీలు ఉంటారు. ఈ సంవత్సరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 9,250 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది, సాగు ఖర్చులు కూడా తగ్గుతాయి. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం జాతీయ బ్రాండ్ కల్పించి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుంది. జిల్లాల్లోని పరిశోధనా కేంద్రాలలో నమూనా క్షేత్రాలు ఏర్పాటు చేసి, రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తారు. హన్మకొండ జిల్లాలో కూడా ఈ పథకం వేగవంతంగా అమలవుతోంది. జిల్లాలోని పలు గ్రామాలలో క్లస్టర్లను ఏర్పాటు చేసి, రైతులకు శిక్షణ ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది. వ్యవసాయానికి అవసరమైన బయో ఎరువులు, జీవ రసాయనాలు అందుబాటులో ఉంచడానికి ప్రతి క్లస్టర్‌కు మూడు బయో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో కేంద్రానికి ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తుంది. ఈ కేంద్రాలను రైతు సంఘాలు లేదా సహకార సంఘాలు నిర్వహించవచ్చు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 49 బయో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం వల్ల రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల వారీగా వివరాలు..: ఆదిలాబాద్ జిల్లాలో 20 క్లస్టర్లను గుర్తించారు. ఈ క్లస్టర్లలో 2,500 ఎకరాల భూమిలో 2,500 మంది రైతులు సాగు పనులు చేపట్టనున్నారు. పక్కనే ఉన్న మంచిర్యాల జిల్లాలో 15 క్లస్టర్ల ద్వారా 1,875 ఎకరాల్లో 1,875 మంది రైతులు పంటలు పండించనున్నారు. అదేవిధంగా.. కుమురంభీం జిల్లాలో అత్యధికంగా 24 క్లస్టర్లలో, 3,000 ఎకరాల్లో 3,000 మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగం కానున్నారు. నిర్మల్ జిల్లాలో కూడా 15 క్లస్టర్లను ఏర్పాటు చేసి, 1,875 ఎకరాలలో 1,875 మంది రైతులకు ఈ అవకాశం కల్పించారు.

# వాగు దాటలేక అవస్థలు



**పెద్దదోర్నాల, తెలంగాణ దిశ :** పెద్దదోర్నాల మండలంలోని గంటవానిపల్లి గ్రామం ఎప్పుడూ సమస్యలతోనే సతమతమవుతూ జీవనం సాగిస్తోంది. కురుస్తున్న అకాల వర్షాలు మరల గ్రామ ప్రజల దుస్థితిని వెలుగులోకి తెచ్చాయి. గ్రామం అంచున ప్రవహించే వాగు ఒక్కసారిగా ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామ ప్రజల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. వర్షాకాలం రాగానే గంటవానిపల్లె ఒక ద్వీపంలా మారిపోతుంది. రోగులు ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి లేక ప్రాణాలు కోల్పోయిన సంఘట నలు గ్రామస్తుల కళ్లముందే జరిగాయి. విద్యార్థులు పాఠశాలలకు, రైతులు మార్కెట్లకు వెళ్లే మార్గం లేక చీకట్లో కూర్చోవాల్సి వస్తోంది. ప్రభుత్వాలు మారుతున్నా పరిష్కారం కాని సమస్య ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు వస్తున్నారు, ఓట్లు అడుగుతున్నారు. కానీ గ్రామంలోని సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గత వందేళ్లుగా సమస్యలు వేధిస్తున్నాయని గ్రా మపెద్దలు ఆవేదనతో చెబుతున్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ తక్షణ చికిత్స కోసం వంతెన లేక ఇతర గ్రామాలకు చేరుకోలేకపోతున్నారు. మా గ్రామంలో చనిపోవాల్సిందే గాని బయటకు వెళ్లి ఆసుపత్రి చేరుకోవడం అసాధ్యం అనే వాక్యాలు గ్రామ పరిస్థితిని బహిర్గతం చేస్తున్నాయి. వాగుపై వంతెన–రేపటి తరాల కోసం కల గంటవానిపల్లె ప్రజల ప్రధాన డిమాండ్ ఒక్కటే. వాగుపై ఒక వంతెన నిర్మించాలి. గ్రామం బయటకు వెళ్లే మార్గం శాశ్వతంగా సులభతరం కావాలి. కనీస అవసరాల కోసం ఇన్ని తిప్పలు పడకూడదని గ్రామస్తులు కోరుతున్నారు. మాకు వంతెన కడితేనే రేపటి తరాల భవిష్యత్తు కాపాడబడుతుంది. లేనిపక్షంలో మా పిల్లలు కూడా మాదిరిగానే జీవితాన్ని కొనసాగించాల్సి వస్తుంది అని గ్రామస్తులు చేతులెత్తి ప్రభుత్వానికి వేడుకుంటున్నారు. ప్రభుత్వాన్ని కదిలించే పిలుపు గంటవానిపల్లె పరిస్థితి ఒక్కరోజు సమస్య కాదు. పాత తరాల నుంచి వస్తున్న సమస్యే. ఈ కష్టాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోవడమే అసలు సమస్య. ఓట్లు వేసే సమయంలో పరిష్కారం చూపాలని, వాగుపై వంతెన నిర్మించి గ్రామానికి వెలుగులు నింపాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మరో ఎమ్మెల్యే రాసలీలలు..?

**శ్రీకాకుళం,, తెలంగాణ దిశ :** అనేక ఇబ్బందులు ఎదుర్కొని.. అనేక కష్టాలను తట్టుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి సొంత పార్టీ ఎమ్మెల్యేలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ మధ్య సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వంటి వారి ఉదంతాలు మర్చిపోకముందే.. మరో ఎమ్మెల్యే పై వైసీపీ బాంబు పేల్చింది. ఇదీ ఎమ్మెల్యే గారి అసలు రూపం అంటూ సంచలన విషయాలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆముదాలవలస నియోజకవర్గంలో టిడిపి నుంచి పోటీ చేసిన కూన రవికుమార్ విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నా రు.. అయితే ఇటీవల కాలంలో ఆ నియోజకవర్గంలో ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలో పనిచేసే వారికి తరచుగా బదిలీలు అవుతున్నా యి. అందులో మహిళలు అధికంగా ఉండడం విశేషం. అయితే దీని వెనుక అసలు కారణం ఇదీ అని ఫ్యాన్ పార్టీ సోషల్ మీడియా విభాగం ఒక సంచలన విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. కూన రవికుమార్ అర్ధరాత్రి పూట మహిళలకు కాల్ చేస్తున్నారట. కాన్ఫరెన్స్ పెట్టిస్తున్నారట. ఈ వ్యవహారం మొత్తాన్ని టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న ఎమ్మెల్యే అనుచరుడు, కంప్యూటర్ ఆపరేటర్ దీనా పర్యవేక్షిస్తున్నారట.. రాత్రి అయితే చాలు ఎమ్మెల్యే కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులకు కాల్స్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారట. మాట వినకపోతే బదిలీ చేస్తా నంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారట..కూన రవికుమార్ కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్నారని వైసిపి ఆరోపిస్తోంది.. కేజీబీవీ ప్రిన్సిపల్ కు అర్ధరాత్రి పూట ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారట. పక్కలోకి వస్తావా.. బదిలీ చేయించాలా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వైసీపీ సోషల్ మీడియా విభాగం ప్రచారం చేస్తోంది. మరోవైపు టిడిపి సోషల్ మీడియా విభాగం కూడా అలర్ట్ అయిపోయింది. వైసిపి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొడుతోంది. గతంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గోరంట్ల మాధవ్, ఇంకా కొంతమంది ప్రజాప్రతినిధులు చేసిన వ్యవహారాలు మర్చిపోయారా.. మీ హయాంలో జరిగింది కాబట్టి.. ఇప్పటి కూటమి ప్రభుత్వంలో కూడా జరుగుతుందని అనుకుంటున్నారా.. అంటూ కౌంటర్ ఇస్తోంది. మొత్తానికి అటు వైసిపి.. ఇటు టిడిపి సోషల్ మీడియా విభాగాల పోటాపోటీ యుద్ధం వల్ల ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక్కసారిగా వార్తల్లో వ్యక్తయిపోయారు.

# రోగులతో ఆస్పత్రుల కిటకిట..!



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణలో విష జ్వరాలు పెరిగిపోతున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వాటితో పాటు వైరల్ ఫీవర్స్ వణికిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎక్కువగా వర్షాలు పడుతుండట ంతో దోమల వ్యాప్తి ఎక్కువయింది. దీంతో ఎక్కువ మంది జ్వరపీడితులు తెలంగాణలో కనిపిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరిగిపోయింది. అదే సమయంలో డెంగీ జ్వరం కూడా తెలంగాణను వణికిస్తుంది. మరొకవైపు మలేరియా వ్యాధి కూడా ప్రబలుతోందని లెక్కలు చెబుతున్నాయి. అనేక మంది ఇన్ పేషెంట్లుగా ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. గత రెండు వారాల నుంచి భారీ వర్షాలు నమోదు అవుతుండటంతో దోమల వ్యాప్తి పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. తెలంగాణలోని హైదరాబాద్ తో పాటు అన్ని ప్రాంతాల్లో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని వైద్యులు తెలిపారు. ప్రధానంగా ములుగు, మహబూబ్ నగర్, మెదక్, యాదాద్రి భువనగిరి, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, వరంగల్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో జ్వరాలతో ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ దాదాపు మూడు వేలకుపైగా డెంగీ కేసులు నమోదయినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ప్లేట్ లెట్స్ పడిపోతుండటంతో రక్త సేకరణ కూడా ఖర్చుతో కూడిన విషయంగా మారింది. రక్తదాతలు సహకరిస్తున్నప్పటికీ అందరూ ప్రయివేటు ఆసుపత్రిలో చేరే స్థోమత లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రులు కూడా రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. దీంతో పాటు చికెన్ గున్యా కేసులు కూడా ఎక్కువగా ఉన్నాయంటున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ పదమూడు లక్షల మంది జ్వరాన పడినట్లు వైద్య శాఖ అధికారులు విడుదల చేసిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత కూడా ప్రజలను ఇబ్బందులను పెడుతుంది. ఓపీ కౌంటర్ల వద్ద కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రద్దీ పెరిగింది. జ్వరంతో వచ్చిన వారికి పరీక్షలు చేసి వారికి రోగ నిర్ధారణ చేసే సమయానికి తలదాచుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో జ్వరంతో బాధపడుతున్న వారి సంఖ్య లక్షల్లో ఉందని చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సహకార సంఘం లో రైతులకు అందుబాటులో యూరియా

## -సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, తెలంగాణ దిశ :** మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సాయంత్రం పిఎసిఎస్ మంథని లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టా దారు పాసు పుస్తకం, ఆదార్ జీరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉ ంచుతున్నామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుం డా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడిఏ,
ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని,రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకోవాలని కోరారు.

# పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా డమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగాణలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగుతోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించుకున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు, పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటు లో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వం తప్పిదాలు ఉంటే నిలదీయండి...

# రేజంగ్ల రజ్ కలశ యాత్రకు ఘన స్వాగతం



**పెద్దపల్లి, తెలంగాణ దిశ:** పట్టణంలోని కమాన్ వద్ద రేజంగ్ల రజ్ కలశ యాత్రకు అఖిల భారత యాదవ మహాసభ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, తమ్మ డబోయిన ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కమాన్ నుండి జండా వరకు యాత్ర కొనసాగించిన అనంతరం కలశనాకి వందనం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆద్వర్యంలో తలపెట్టిన యాత్రను ఉద్దేశించి పెద్దపల్లి మండలం మాజీ సైనికుడు మేకల విజయ్ కుమార్ యాత్ర విశేషాలను వివరించారు. 1962లో భారతదేశం, చైనాతో యుద్ధం చేస్తున్న సమయంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాటం చేసి సుమారు 3000 పైచిలుకు చైనా సైనికులను చంపి 114 మంది యాదవ సైనికులు వారి రక్తాన్ని చిందించి వీరమరణం పొందారని తెలిపారు. అట్టి రక్తంతో కలిసిన మట్టిని కలశంలో వేసుకొని దేశవ్యాప్తంగా పర్యటన చేస్తూ అహిర్ రెజిమెంట్ ను పునరుద్ధరణ చేయాలని గొప్ప సంకల్పంతో ఈ యాత్ర సాగు తున్నదని,
ఈ యాత్ర భారతదేశ దేశభక్తికి సంబంధించిన అంశం అని, యాదవుల శౌర్యానికి ఒక ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్ యాదవ్, రాజం మహంత కృష్ణ, అట్ల సాగర్ యాదవ్, మల్లెతుల నాగరాజు యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రోక్ సంకేతం.. 12 ఏండ్ల ముందే!




గుండెపోటు.. ఈ మధ్య తరచుగా వినిపిస్తున్న మాట. ఒకప్పుడు 60 ఏండ్లు దాటిన వారిలోనే హృదయ సంబంధిత సమస్యల గురించి వినేవాళ్లం. కానీ కరోనా తరువాత యుక్త వయసు వారిలోనూ హృద్రోగ సమస్యలు, గుండెపోటు మరణాలనుచూస్తున్నాం. కారణాలేవైనా ఈ గుండెపోటు సమస్య అప్పటికప్పుడు రాదంటున్నారు వైద్యులు. తాను అలసిపోతున్న సంకేతాలను శరీరం ద్వారా మనకు 12 సంవత్సరాల ముందు నుంచే హెచ్చరిస్తుందని చెబుతున్నారు. పుష్కర కాలం కన్నా ముందు నుంచే శరీరం మనకిచ్చే సంకేతాలు ఏంటి? వాటిని గుర్తించడం ఎలా? గుండెపోటు రిస్క్‌ను ముందుగానే పసిగట్టడానికి ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి? ముందస్తు చికిత్సా పద్ధతులు ఏమున్నాయి? తదితర విషయాలు ఇవాళ్టి 'ఊపిరి'లో తెలుసుకుందాం..

శారీరక శ్రమ అనేది గుండెకు రక్షణ కల్పిస్తుంది. గతంలో మన పూర్వికులు నిరంతరం శారీరక శ్రమపైనే ఆధారపడి జీవించేవారు. అందుకే అప్పట్లో గుండెపోటు లాంటి సమస్యలు చాలా తక్కువ. ఒకవేళ వచ్చినా కూడా అది 60, 70 ఏండ్లు దాటిన వారిలో మాత్రమే చూసేవాళ్లం. కానీ, ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా చాలామంది హృద్రోగాలకు గురవుతున్నారు. అందుకు మన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులే ప్రధాన కారణం అని చెప్పాలి. గతంలో రవాణా సదుపాయాలు అంతగా ఉండేవి కావు. అందువల్ల మన పెద్దలు పొరుగు ఊళ్లకు కూడా కాలినడకన వెళ్లేవాళ్లు. సైకిళ్ల మీద పదుల కిలోమీటర్లు ప్రయాణించేవారు. ఆడవాళ్లయితే దుస్తులు ఉతకడం, నీళ్లు చేదడం, పిండి రుబ్బడం లాంటి పనులన్నీ స్వయంగా చేసుకునేవారు. దీనివల్ల వాళ్లు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను శారీరక శ్రమ చేసేవారు. సమయానికి భోజనం తినేవారు. త్వరగా పడుకుని కంటినిండా నిద్ర పోయేవారు. తెల్లవారుజామునే లేచి పనుల్లో మునిగిపోయేవారు. మానసిక ఒత్తిళు కూడా చాలా తక్కువగా ఉండేవి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కారణంగా.. ఏ సమస్య వచ్చినా ఒకరికొకరు అండగా నిలిచేవారు. దీంతో మానసిక సంఘర్షణ ఉండేది కాదు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. విద్యార్థి దశ నుంచే మానసికంగా, శారీరకంగా చాలామంది ఒత్తిడికి గురవుతున్నారు. ఉద్యోగరీత్యా ఉరుకులు, పరుగుల జీవనం గడపాల్సి వస్తున్నది. ఇవన్నీ మనిషి గుండెను బలహీనపరుస్తున్నాయి.

మారిన ఆహారపు అలవాట్లు: ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చాలామంది పాటించడం లేదు. జంక్‌ఫుడ్‌కు ఎక్కువగా అలవాటు పడ్డారు. ఉద్యోగరీత్యా తీరిక లేక కొందరు, మారిన జీవన విధానానికి అలవాటుపడి మరికొందరు ప్రాసెస్డ్ ఫుడ్, జంక్ ఫుడ్, ఔట్‌సైడ్ ఫుడ్ తీసుకుంటున్నారు. దీని వల్ల చెడు కొవ్వు పెరిగి ఊబకాయం బారినపడుతున్నారు. అంతేకాదు ఆహారంలోని హానికారక రసాయనాలు, కలుషిత పదార్థాలు అనారోగ్యానికి దారితీస్తున్నాయి. ఊబకాయంతో మధుమేహం పలకరిస్తున్నది. ఈ రెండూ గుండెను బలహీనపరుస్తున్నాయి.

ఇవే ఆ సంకేతాలు: సాధారణంగా గుండెపోటు సంబంధిత సమస్యలు హఠాత్తుగా రావు. గుండెపోటుకు 12 సంవత్సరాల ముందే మన గుండె కొన్ని రకాల హెచ్చరికలు పంపుతుంది. ముఖ్యంగా చురుకుగా నడవలేకపోవడం, సైక్లింగ్, స్విమ్మింగ్ లాంటివి గతంలో లాగా చేయలేకపోవడం. ఉదాహరణకు 10 ఏండ్ల కిందట ఒక వ్యక్తి గంటలో 5 కిలోమీటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడవగలిగి, పదేండ్ల తర్వాత అదే గంటలో 3 కిలోమీటర్లు నడవడానికే ఆపసోపాలు పడితే.. గుండె బలహీనం అవుతున్నట్టే అని గుర్తించాలి. వయసు పెరగడం వల్ల.. శరీరంలో సత్తువ తగ్గిందని చాలామంది ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకుంటారు. అదే వాళ్ల కొంప ముంచు తుంది. శాస్త్రీయంగా 18 నుంచి 60 ఏండ్ల వయసు వారు గంటకు 5 కిలోమీటర్లు చురుకుగా నడవగలగాలి. అలా నడవలేకపోతే వారిలో అనారోగ్య సమస్యలు దాగి ఉన్నట్లు అనుమానించాల్సిందే! అంటే ఒక వ్యక్తి 30 ఏండ్ల వయసులో గంటకు 5 కిలోమీటర్లు చురుకుగా నడిచినప్పుడు, 35 ఏండ్లప్పుడూ గంటలో 5 కిలోమీటర్లు నడవగలగాలి. అలా నడవలేకపోతే.. గుండె బలహీనపడుతున్నదని అనుమానించి, తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిది. కొందరిలో వయసురీత్యా మోకాళ్ల నొప్పులతో పాటు ఊబకాయం లాంటి సమస్యల కారణంగా ఎవరైనా గతంలో లాగా చురుకుగా నడక లేదా ఇతర వ్యాయామం చేయలే కపోతే వారికి గుండెపోటు సంకేతాలు ఉన్నట్లు అనుమానించలేం. కానీ, వారికి మోకాళ్ల నొప్పులు, ఊబకాయం లాంటి వాటికి చికిత్స ఇచ్చిన తరువాత కూడా చురుకైన నడక లేదా వ్యాయామం చేయలేకపోతే మాత్రం అనుమానించాల్సిందే. అయితే గుండెపోటుకు

12 సంవత్సరాల ముందు నుంచే శరీరంలో సత్తువ తగ్గి, చురుకైన నడక, సైక్లింగ్, స్విమ్మింగ్ లాంటి వ్యాయామాలు చేయలేకపోతుం టారు. అంటే వ్యాయామం చేసేటప్పుడు, నడక సమయంలో అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. వీటిని నిశితంగా గమనించి వెంటనే వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

ఈ నియమాలు తప్పనిసరి: శారీరక శ్రమ చేయక పోవడంతో ఊబకా యం, మధుమేహం రిస్క్ పెరుగుతుంది. డబ్ల్యూహెచ్‌ఓ ప్రకారం వారానికి 150 నిమిషాల పాటు కచ్చితంగా శారీరక శ్రమ చేయాలి. గంటకు ఐదు కిలోమీటర్లు నడవాలి. లేకపోతే అనారోగ్య సమస్యలు ఉన్నట్టే అని భావించాలి. వైద్యులను సంప్రదించాలి. 18 నుంచి 60ఏండ్ల వయసు వారికి ఈ నియమం వర్తిస్తుంది. బ్రిస్క్ వాకింగ్, స్విమ్మింగ్, వాకింగ్, రన్నింగ్, జిమ్ వంటివి వారంలో రెండుసార్లు 60 నుంచి 90 నిమిషాలు వరకు చేయాలి. వీటితోపాటు యోగాసనా లు రెగ్యులర్‌గా వేస్తూ ఉంటే మీ గుండె పదిలంగా ఉంటుంది.

ఎంతసేపు అలా కూర్చోవడం?: ఒకేచోట గంటల తరబడి కూర్చోవడం స్మోకింగ్‌తో సమానం. అంటే ధూమపానం వల్ల గుండెకు ఎంత హాని కలుగుతుందో, ఒకేచోట ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల కూడా అంతే ముప్పు కలుగుతుంది. డెస్క్ జాబ్‌ల వల్ల గంటల తరబడి కూర్చొని పనిచేయాల్సి వస్తున్నది. అయితే ఉద్యోగంలో అలా పనిచేయక తప్పని పరిస్థితి. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఈ సమస్యను నివారించవచ్చు. గంటల తరబడి ఒకేచోట కూర్చోకుం డా మధ్యమధ్యలో లేచి అటూ ఇటూ తిరగడం లాంటివి చేయాలి. దీనివల్ల సమస్యను కొంతవరకు నివారించవచ్చు.

## మంథనిలో తాళం వేసిన ఇంట్లో మరో చోరీ

### -ఈ వరుస దొంగతనాలతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



మంథని: మంథని పట్టణంలోని రాంపల్లి ఆనంద్‌కు చెందిన తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది.ఆనంద్ దాదాపు గత పది రోజులుగా సొంత పనుల నిమిత్తం వరంగల్ లో నివాసం ఉంటున్నాడు. ఆనంద్ కు తెలిసిన వ్యక్తిని తమ ఇంటి వైపు వెళ్లి చూడమని ఆనంద్ చెప్పడంతో ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి చూడగా ఇంటి కిటికీలను తొలగించి, తాళాలను పగులగొట్టి దొంగలు ఇంట్లోకి చొరబడినట్లు గ్రహించి ఇంటిలోపల సామాన్లు, బట్టలు అనుమానాస్పదంగా పడి ఉన్న విషయాన్ని వెంటనే ఆనంద్ కు ఫోన్ లో ఈ విషయాన్ని తెలిపాడు. ఏం నష్టం జరిగిందో పోలీస్ విచారణ లో తెలియాల్సి ఉంది. ఈ దొంగతనం

ఎప్పుడు జరిగిందో కూడా తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ఇంటి యజమాని ఆనంద్ మ ంథని కి వస్తేగానీ ఏం పోయిందో తెలిసే అవకాశం ఉంది.పోలీ సులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. దర్యాప్తులో విషయా లన్నీ తెలిసే అవకాశం ఉంది.

తాళం వేసి ఉన్న ఇండ్లనే దొంగలు టార్గెట్ చేస్తూ దోచుకు పోతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి రాత్రివేళలో గట్టి నిఘాతో పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## తడి వేళ.. పొడిగా ఉంచుదాం!

పెద్దల సంగతేమో కానీ, పసిపిల్లలకు మాత్రం పరీక్షే! హాయిగా అమ్మ ఒడిలో ఆడుకోవాల్సిన చిన్నారులు వాతావరణ మార్పుల వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతుంటారు. వాతావరణంలో తేమ, పొడిబారని దుస్తుల కారణంగా వారి శరీరంపై దద్దుర్లు తలెత్తుతాయి. కొందరు చిన్నారుల్లో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వానాకాలంలో పిల్లలు వెచ్చగా, హాయిగా గడపాలంటే ఈ కింది జాగ్రత్తలు తప్పక పాటించాల్సిందే.. వానాకాలంలో చిన్నారులకు రెండుపూటలా స్నానం చేయించాలనే ఆరాటం వద్దు. ఇలా రెండు పూటలా స్నానం చేయిస్తే చర్మంపై ఉండే సహజ నూనెలు తొలగిపోయి.. చర్మం పొడిబారుతుంది. రోజుకు ఒకసారి గోరువెచ్చని నీటితో తక్కువ సమయం స్నానం చేయించండి. సబ్బు రుద్దేయకుండా.. సహజ ఉత్పత్తులతో స్నానం చేయిస్తే మంచిది. క్రీములు వాడటం వల్ల చర్మ రంధ్రాలు మూసుకుపోయి, బిడ్డ ఇబ్బందిపడతాడు. వాటికి బదులుగా నెయ్యి, బాదం నూనె, అలివ్ అయిల్ లాంటి వాటిని తక్కువ మోతాదులో అప్లయ్ చేయండి. ఇలా చేయడం వల్ల బిడ్డ చర్మం మృదువుగా తయారవుతుంది. వానాకాలంలో పిల్లలకు వాడే టవల్స్, దుస్తులు బ్యాక్టీరియాకు ఆవాసాలుగా ఉంటాయి. వాటినుంచి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడేందుకు సురక్షితమైన లాండ్రీ వాష్‌నే వాడాలి.

వాటిని సూర్యరశ్మిలో ఆరబెట్టడం వల్ల తాజాగా ఉండటంతో పాటు క్రిమిరహితంగా మారుతాయి. తడి కారణంగా డైపర్ మార్చిన తర్వాత కూడా చర్మం ముడతల్లో కొంత తేమ మిగిలే ఉంటుంది. కొత్త డైపర్ వేసేముందు బిడ్డ చర్మాన్ని సున్నితంగా తుడిచి పూర్తిగా పొడిగా మారిన తరువాత వేయాలి.

లేదంటే తడి ప్రదేశంలో దద్దుర్లు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఒకవేళ దద్దుర్లు వచ్చినా జింక్ ఆక్సైడ్ ఉన్న సహజ పదార్థాలతో కూడిన డైపర్ రాష్ క్రిమ్ వాడటం మంచిది.

# రాజకీయ పార్టీల్లో అనిశ్చితి

**హైదరాబాద్ , తెలంగాణ దిశ :** రాజకీయాలు అందరికీ ఒక పట్టానా అర్థం కానీ బ్రహ్మ పదార్థం. ఈ రంగంలో రోజు, రోజుకు మార్పులు చోటుచేసు కుంటున్నాయి. నాటకంలో ఒక ఎపిసోడ్ ముగిసిందనుకునే లోపు మరో ఎపిసోడ్ కు తెర లేవడం జరుగుతూనే ఉంది. అలాగే అన్ని పార్టీల్లో ఒకేవిధమైన సమస్య పొడసూపడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వీటిలో కొన్నిటికి నాయకులు కారణమైతే, మరికొన్ని పరిస్థితులు కారణమవుతాయి. పరిస్థితులు ఎప్పుడూ ఏ విధంగా మార్పులు చెందు తాయో అర్థం కానీ పరిస్థితి.గడిచిన ఏడాది కాలంలో పరిస్థితి వేరు. ఈ నెల రోజుల్లో మారిన సమీకరణాలు వేరు. ఒక్కో ఇష్యూ తెరమీ దకు వచ్చి అట్టే మాయమైపోతున్న తీరు పరికిస్తే ఆశ్చర్యం కలుగు తుంది. ఎంత త్వరగా మార్పులు సంభవిస్తున్నాయో అర్థం చేసుకోవ చ్చు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ను ఏవిధంగా ముప్పుతిప్పలు పెడదామని చేసిన ప్రయత్నాలు వారికే చుట్టుకొని, చివరికి వారి సమస్యలు వారే పరిష్క రించుకునేందుకే తలప్రాణం తోకకు వచ్చినట్ల యింది. పదేళ్లు పాలించిన ప్రభుత్వం, తమకు ఎదురులేదని, తాము తప్ప ఈ రాజ్యాన్ని పాలించే అర్హత ఎవరికి లేదని, ప్రజలకు వేరే ప్రత్యామ్నాయం లేదని విర్రవీగుతున్న సమయంలో, ఎవరూ ఊహించని ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. అధికార మత్తులో జోగుతున్న అప్పటి ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో తమ ప్రభుత్వంపై విశ్వాసం రోజు రోజుకు తిరిగిపోతు న్నది అనే వాస్తవాన్ని గ్రహించలేక పోయారు. ఒకటి, రెండు రాజకీయ మార్పులు సూచనప్రాయంగా కనిపించినా, వాటిని పట్టించుకోలేదు. పర్యవసానంగా వెళ్ళూనుకొని ఉన్న భారీ వృక్షం ఒక్క గాలివానకు పడిపోయినట్లు పార్టీ కకావికలమైంది. ఆ వృక్షాన్ని నమ్ముకొని గూ ళ్లు కట్టుకొని జీవిస్తున్న కొన్ని పక్షులు విపత్తును ముందే గ్రహించి వేరే వృక్షాన్ని ఆశ్రయించగా, పసిగట్టలేని కొద్దిమంది మాత్రం అలాగే ఉండిపోయి పడిపోయిన శకలాలు మళ్ళీ జీవం పోసుకుంటాయేమో నని ఆశగా ఎదురుచూస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని అస్థిర పర్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోగా, వారికే భూమరంగ్ అవుతున్నాయి. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు, కార్యక ర్తలను, నాయకులను కార్యోన్ముఖులను చేసేందుకు చేస్తున్న ప్రయ త్నాలు బెడిసికొడుతున్నాయి. సమస్యల మీద సమస్యలు చుట్టుము ట్టడంతో పాటు ఇంటిపేరు పెద్దాయనకు తలనొప్పిగా పరిణమించి ంది. పార్టీలో పెద్దాయన తరువాత తామే అంటూ ప్రత్యక్షంగా ఇద్దరు, పరోక్షంగా నలుగురు ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడుతుం డడంతో పెద్దాయన వారిని ఏవిధంగా సంజాయించాలనే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉండగా చిన్న సమస్యలుగా వీటిని గోటితో తీసివేసిన పెద్దాయనకు అధికారం కోల్పోయిన మరుక్షణం ఈ సమస్యలే పెనుభూతాలుగా మారాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఏవిధంగా మంత్రాంగం చేయాలనే విషయంలో పెద్దాయన ఫాంహౌస్ నుంచి సంధిస్తున్న ఒక్కో అస్త్రం కొద్దిదూరం ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకునే లోపే అంతర్ధానంఅవడం కనిపిస్తోంది.లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిన తరువాత వ్యక్తిగతంగా ప్రజల్లోకవిత ప్రాభవం ఈమేరకు ఉందని పెద్దాయన పరీక్షించేందుకు చేసిన ప్రయత్నం పార్టీలో వేరేలా ప్రకంపనలకు దారితీసింది. జాగృతి పేరుతో కవిత దూకుడు పార్టీలో కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. కొన్ని విషయాలపై పార్టీ నాయకుల న్నా ముందే స్పందించడం, కార్యక్రమాల నిర్వహణతో కంటిగింప య్యింది. ఒక దశలో పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ట్లుగా భావించే ఒకరిద్దరు నాయకులపై చేసిన వ్యాఖ్యలు గందరగోళ పరిస్తితులకు దారితీశాయి. పార్టీ వీడి కొత్త కుంపటి పెట్టే అవకాశాలున్నాయని కూడా ఊహాగానాలు ఊపందుకున్నాయి. బీసీ రిజర్వేషన్లపై ఏకంగా 72 గంటల దీక్ష చేస్తానని ప్రకటించిన కవిత 24 గంటలు కాకముందే అకస్మాత్తుగా దీక్ష విరమించుకోవడం వెనుక పెద్దాయన ఆదేశాలున్నట్లు వార్తలు వచ్చాయి. అన్న చెల్లెళు ళ్ళ రాఖీతో నైనా ఏకం అవుతారని భావించిన ఆ పార్టీ నాయకులు నిరాశకు గురయ్యారు. ప్రతీరోజు ఏదోవిధంగా వార్తల్లో వ్యక్తిగా మైలేజ్ అందుకున్న కవిత ఒక్కసారిగా మౌనం వహించడానికి కారణాలు ఏమై ఉంటాయనే విషయంలో చర్చ ఊపందుకుంది. ఆ తరువాత కొడుకు చదువుల కోసం 15 రోజులు అమెరికా ప్రయాణం పెట్టుకున్న కవిత తిరిగి వచ్చే వరకు పరిస్థితిపై వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు.మంత్రి పదవి కోసం అంగలారుస్తూ నోటికి వచ్చిందలా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. రోజు, రోజుకు కొత్త రకం గళం విప్పుతున్న కోమటిరెడ్డి ఎపిసోడ్ ఎలా ముగుస్తుందని చర్చ కాంగ్రెసులో అంతర్గతంగా జరుగుతోంది. కానీ ఒక్క అన్న తప్ప ఎవరూ ఈ విషయంలో నోరు మెదపడం లేదు. కోమటిరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి ఊకోబెడతారా.? లేక ఆయనే విసిగిపోయి ఊకుంటారా..? అని కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.కేసీఆర్ కు అనుంగు అనుచరుడైన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎటు వెళ్తాడో అనే ఎపిసోడ్ మాత్రం వారం రోజులు షేక్ చేసింది. బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన "గువ్వ"ల ఏ గూటికి చేరుతుందో అనే విషయంలో చర్చ ఊపందు కుంది. చివరకు ఊహించినట్లుగానే బీజేపీ లో చేరడంతో ఆ ఎపిసోడ్ కు తెరపడింది.బీజేపీలో అధ్యక్ష ఎన్నికలు పార్టీలో విభేదాలను బహిర్గతం చేశాయి. కట్టర్ హిందుత్వ వాది ఆయన రాజా సింగ్ ఈ పరిణామాలతో పార్టీకి రామ్.. రామ్ చెప్పాల్సివచ్చింది. బయటికి వచ్చిన రాజసింగ్ మళ్లీ లోపలికి వెళ్లేందు కు ప్రయత్నిస్తున్నా ఫలితం లేకపోవడంతో ఆయన అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో చేరలేక, ఇటు బీజేపీకి దూరమై ఏకాకిగా మిగిలిపోయా డు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షాల వరకు అన్ని పార్టీల్లో బేధాభిప్రా యాలు, అభిప్రాయ బేధాలు పొడసొపుతూనే ఉంటాయి. కొన్ని వాటంతట అవే సద్దుమణుగుతాయి. కొన్ని నాయకత్వ చొరవతో పరిష్కారమవుతాయి. ఏదోవిధంగా వార్తలకు ఎక్కాలని, ప్రతీ రోజు తనపేరు మారుమో గాలని ఒకటి, రెండు మీడియాలో కామెంట్ చేయడం, సోషల్ మీడియాలో వైరల్ కావడం, వాటిపై విశ్లేషణలతో హైలైట్ కావడం, వాటిని ఆధారంగా చేసుకొని ప్రత్యేక ఇంటర్వ్యూలు ప్రసారం చేయించుకొని తమకుతామే పెద్ద నాయకుడిగా ఊహించుకో వడం పరిపాటిగా మారింది.

## బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

### ఇద్దరు సిక్కుల ఊచకోత

లండన్, : బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నా మని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు- తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

## యూరియా అధిక వాడకం ప్రమాదకరం..

### - జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**పెద్దపల్లి, తెలంగాణ దిశ :** యూరియా అధికంగా వాడటం ప్రమాదకరమని, యూరి యాను నిల్వ ఉంచరాదని, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులకు కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ తెలిపారు. యూరియా బస్తాలను ముందస్తుగా కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ఎరువు గాలిలో కలసిపోయే స్వభావం ఉంటుందని, దానిలో గల నత్రజని పోషకం అవిరైపోతుందన్నారు. ఇలాంటి బస్తాలను వాడినప్పుడు మొక్కకు నత్ర జని పోషకం సరిగా అందక దిగుబడులు బాగా తగ్గిపోతాయని అన్నారు. 45 కిలోల యూరియా బస్తాలో 20 కిలోల నత్రజని, పోషకం ఉంటుందని, బస్తాలు ముంద స్తుగా కొన్ని నిల్వ చేసుకుంటే ఈ 20 కిలోలు నత్రజని పోషకం ఆవిరి అయిపోతాయని అన్నారు. అలాగే బస్తాలు ఇండ్లలో నిల్వ చేసుకుంటే గాల్లో కలిసి పోతున్నప్పుడు, ఘాటైన ప్రమాదకరమైన విషవాయువు విడుదలవుతుందని, దీని వలన ముక్కు మంట, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఇతర శ్వాసకోశ వ్యాధులు వస్తాయ ని అన్నారు. ప్రస్తుత డోసు ఎంత అవసరం ఉ ందో అంత మేరకే యూరియా కొనుగోలు చేసి వాడుకోవాల ని, ముందస్తుగా కొని నిల్వ చేసుకొని డబ్బులు వృథాతోపాటు ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. యూరియాను ఒకేసారి పెద్ద మొత్తంలో అంటే ఎకరానికి ఒక బస్తా చొప్పున ఒకేసారి వేస్తే, మొక్క విపరీతంగా ముదిరాకు పచ్చ లోకి వచ్చి,చీడ పీడలను ఆకర్షిస్తుందని, పంట కాలం, సాగు ఖర్చు పెరిగి పోతుందని, పూత ఖాతా, పంట దిగుబడి తగ్గిపోతుందని అన్నారు. వరి పొలంలో యూరియా వేసినప్పుడల్లా 15 లేదా 20 కిలోల యూరి యాను పొడి ఇసుకలో కలిపి పంటకు సమంగా వేసుకోవాలి. అలాగే15 రోజులకు ఓసారి చెప్పున 4 దఫాలు వేసుకోవాలని, చివరి దశలో యూరియాతో పాటు ఒక 20కిలోల పొటాష్ కలిపి వేసుకుంటే సరిపోతు ంద ని అన్నారు. యూరియా పంటకు ఎంత మంచి చేస్తుందో అధికంగా వాడితే అంతకంటే ప్రమాదకరమైందని రైతులు తెలుసు కోవాలని జిల్లా వ్య వసాయ అధికారి పేర్కొన్నారు.

# హోంగార్డు సిబ్బందికి కమిషనర్ కార్యాలయంలో దర్బార్



**సిద్దిపేట, తెలంగాణ దిశ :** యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యంహోంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము.హోంగార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమే. హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తామని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. చిన్న చిన్న పొరపాట్లతో జీవితం నాశనం చేసుకోవద్దు, వ్యక్తిగతంగా డిపార్ట్మెంట్ పరంగా క్రమశిక్షణ చాలా ముఖ్యం, ఎవరు కూడా విధులకు చెప్పకుండా ఆబ్సెంట్, గైర్హాజర్ కావద్దని సూచించారు, ఒకరికొకరు మర్యాద ఇచ్చిపుచ్చుకోవాలి, ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రతిరోజు వాకింగ్ రన్నింగ్ స్విమ్మింగ్ యోగ మెడిటేషన్ ఏదో ఒకటి తప్పకుండా చేయాలి,ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వహించ గలుగుతాం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఆల్కహాల్ వాటికి బానిసలు కావద్దని సూచించారు, విధినిర్వహణ కుటుంబాన్ని సమభాగాలలో చూడాలని తెలిపారు, ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సివిల్ వివాదాలలో తల దూర్చవద్దన్నారు, మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు, వచ్చే జీతం లో కొన్ని డబ్బులు భవిష్యత్తు అవసరాల గురించి పొదుపు చేసుకో వాలని తెలిపారు, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. రేనికోట్స్, ఉలన్ జర్కిన్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. జిల్లాలో హోంగార్డ్ మంచిగా విధులు విధులు నిర్వహిస్తున్నారని అభినంది ంచారు. జిల్లాలోని హోంగార్డ్స్ పిల్లలు జిల్లాలో ఏ ప్రైవేట్ స్కూల్లో చదివిన 50% ఫీజ్ కన్సిషన్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు,ప్రతి పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిం చారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమా లకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు, ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేద సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. క్రమశిక్షణ తప్పితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దర్బార్ కార్యక్రమ ంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, హోంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు హోంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడియం పొలిటికల్ రిటైర్మెంట్..!



**వరంగల్, తెలంగాణ దిశ :** కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో ఫిరాయింపులు అనేవి సర్వసాధారణంగా మారిపోయాయి. 2014లో అధికారంలోకి వచ్చిన అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది. దానికి రాజకీయ పునరేకీకరణ అని పేరు పెట్టుకుంది. 2018 లోనూ ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహించింది. అసలు ప్రతిపక్షం అనేది లేకుండా చూసుకుంది. 2014, 2018 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆటలు సాగాయి కానీ.. 2023 కి వచ్చేసరికి ఆ పరిస్థితి లేకుండా పోయింది. పార్టీ ఫిరాయింపుల వల్ల ఏర్పడిన ఇబ్బందిని గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి చవిచూసింది. అందువల్లే ఆ ప్రతీకారాన్ని మిగతా పార్టీల మీద తీర్చుకుంది. అయితే అన్ని రోజులు ఒకే విధంగా ఉంటాయని భారత రాష్ట్ర సమితి అనుకుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో భారత రాష్ట్ర సమితి అనుకున్న లక్ష్యాలు మొత్తం తలకిందులయ్యాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది. భారత రాష్ట్ర సమితి నుంచి ఏకంగా 8 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కడియం శ్రీహరి కూడా ఒకరు. ఆయన భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా కూడా పనిచేశారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్టీ ఫిరాయింపులపై భారత రాష్ట్ర సమితి ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం వద్దకు వెళ్లడంతో.. తీర్పు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా వచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ లేఖ రాయడంతో ఇన్ని రోజులపాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారంతా.. తాము ఆ పార్టీలో చేరలేదని.. అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రిని కలిశామని స్పష్టత ఇచ్చారు. అయితే ఇందులో కడియం శ్రీహరి ఎలాంటి లేఖ రాశారో తెలియదు గాని.. తన రాజకీయ ప్రయాణానికి సంబంధించి కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల విలేకరులతో మాట్లాడిన ఆయన కీలక విషయాలను వెల్లడించారుపార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే అధికారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేదని శ్రీహరి ఇటీవల పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత నైతిక విలువలు కేసీఆర్ కు గుర్తుకు వస్తున్నాయని విమర్శించారు. అయితే కడియం శ్రీహరి మాట్లాడిన మాటలు ఇలా ఉంటే.. గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా హ్యాండిల్స్ లో మాత్రం మరో విధంగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి పోటీ చేయబోనని చెప్పారని? ఇవే తన చివరి ఎన్నికలు అని పేర్కొన్నారని.. రాజకీయంగా ఆయన చరిత్ర ముగిసిపో యినట్టేనని రాసుకోచ్చింది. రాజకీయంగా కడియం శ్రీహరి బలమైన నాయకుడు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా.. కెసిఆర్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అటువంటి వ్యక్తి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను అంటే రాజకీయంగా సన్యాసం తీసుకు న్నట్టు కాదు కదా.. పాపం గులాబీ పార్టీ సోషల్ మీడియా అడ్డగోలుగా ప్రచారం చేస్తోంది. తన కింద ఉన్న మరకలను మరచిపోతోంది. అలాగని ఇక్కడ కడియం శ్రీహరి విలువలు ఉన్న నాయకుడు అని చెప్పడం లేదు. గులాబీ పార్టీ మీద గెలిచి ఆయన కాంగ్రెస్లోకి వెళ్ళిపో యారు. అంతేకాదు తన కుమార్తెకు గులాబీ పార్టీ బీఫారం ఇచ్చినప్ప టికీ.. పక్కనపెట్టి కాంగ్రెస్ లో లాబీయింగ్ చేసుకొని వచ్చారు. తన కుమార్తెకు టికెట్ ఇప్పించుకొని ఏకంగా ఎంపీని చేసుకున్నారు. ఇంత జరిగింది కాబట్టి సహజంగానే గులాబీ పార్టీ సోషల్ మీడియాకు ఆగ్రహం ఉంటుంది. ఆ ఆగ్రహాన్ని ఇలా వ్యక్తం చేస్తోంది.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఈ శ్రమ్ కార్డు విధి విధానాలు వెల్లడించాలి**


**ఆల్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలో**

**డిమాండ్ చేసిన రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు**



**మహబూబాబాద్, తెలంగాణ దిశ :** హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో అన్ని హమాలీ వర్కర్స్ యూని యన్ సీఐటీ యూ జిల్లా 3వ మహాస భకు అంబటి వీరాస్వామి, బత్తుల వెంకన్న అధ్యక్ష వర్గంగా వ్యవహ రించగా, సీఐటీయూ జేండాను సీనియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఆవిష్కరించి కార్యక్రమానికి ప్రారంభించారు. అనంతరం మహాసభలో అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాములు ప్రసంగిస్తూ అన్ని రకాల సరుకుల ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషించే హమాలీ కార్మికుల శ్రమను పాలకులే దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్రం ఈ శ్రమ్ కార్డులు ఇచ్చి విధి విధానాలపై అవగాహన కల్పించచక పోవడం వలన ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యల సాధనకై కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కార్మికుల సమస్యల పట్ల ప్రసంగించారు.అనంతరం హమాలీ యూనియన్ జిల్లా కమిటీని 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కుంట ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరికుంట్ల నాగన్న, కోశాధికారిగా ప్రవీణ్ ఉపాధ్యక్షులుగా అంబటి వీరాస్వామి, బత్తుల వెంకన్న, వెన్ను మోహన్, అల్లం రాములు సహాయ కార్యదర్శులుగా పతంగి పురుషోత్తం, మల్లయ్య, జంపయ్య, వెంకన్న, రవిలు ఎన్నికైనారు. ఈ మహాసభలోసిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, నాయకులు వల్లాల వెంకన్న, జల్లే జయరాజు, బాబుగౌడ్, హమాలీ యూనియన్ నాయకులు సోమిరెడ్డి, క్రాంతి, బాలు, యాకన్న, సత్యం, సురేష్, మల్లయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు


# మండలి ఛైర్మన్ పై అవిశ్వాసం..?




**అమరావతి, తెలంగాణ దిశ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద షాక్ తప్పదా? శాసనమండలి కూటమి హస్తగతం కానుందా? మండలి చైర్మన్ పై వేటు తప్పదా? కోర్టులో ప్రతికూల తీర్పు రాబోతుందా? చైర్మన్ పై కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టనుందా? అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం తప్పదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో స్పష్టమైన బలం ఉంది. అయితే చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటికే రాజీనామా చేసిన వారికి ఆమోదం లభించలేదు. చైర్మన్ మోసేన్ రాజు పెండింగ్లో పెట్టారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు.. చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలు పంపించినా ఆమోదానికి మాత్రం నోచుకోలేదు. చైర్మన్ మోసేన్ రాజు ఉద్దేశపూర్వకంగానే వాటిని తొక్కి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే ఎమ్మెల్సీల రాజీనామా విషయంలో కూటమి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలుపోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జూకీయ ఖానం తదితర ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మండలి చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాలకు ఆమోదం తెలపడం లేదు. అలా ఆమోదం తెలిపిన మరుక్షణం వారి రాజీనామాలు అమల్లోకి వస్తాయి. మళ్లీ ఎన్నికలు జరిగి ఆ ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాల్లో పడతాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరుగుతుంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతోనే చైర్మన్ మోసేన్ రాజు అలా వ్యవహరిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు పాటించడం లేదని.. వాయిదాల మీద వాయిదాలు కోరుతున్నారని.. తనకు అనవసరంగా ఖర్చు అవుతుందని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన కోర్టు పదివేల రూపాయల జరిమానా విధించడం సంచలనంగా మారింది. దీంతో ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు కూటమి పార్టీలో చేరారు. ఇదివరకే జయ మంగళం వెంకటరమణ జనసేనలో చేరారు. జాకీయా ఖానం, పోతుల సునీత బిజెపిలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రీ పద్మశ్రీ టిడిపిలో చేరారు. దీంతో కోర్టు ఏదో ఒక తీర్పు ఇస్తుందన్న నేపథ్యంలోనే వీరంతా ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది.ఒకవేళ వీరి రాజీనామాలు ఆమోదం పొందితే మాత్రం వెనువెంటనే కూటమి మండలి చైర్మన్ మూసేన్ రాజు పై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్సీలు చాలామంది కూటమికి అనుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. వాస్తవానికి 2028 వరకు మోసేన్ రాజు ఎమ్మెల్సీ పదవి ఉంది. అప్పటివరకు ఆయన చైర్మన్గా కొనసాగే పరిస్థితి ఉండేది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మోసేన్ రాజు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఆయనపై అవిశ్వాసం పెట్టి తొలగించేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# మారుతున్న మైండ్‌సెట్..

# ఏఐ స్కిల్స్‌పై ఇంజినీర్ల ఫోకస్



**దేశంలో ప్రతి 10 మందిలో 8 మందిది ఇదే ధోరణి**

**షార్ట్ టర్మ్ కోచింగ్ వైపు 66 శాతం మంది ఆసక్తి**

**'ఎడ్‌టెక్ ఫర్మ్ గ్రేట్ లెర్నింగ్' అధ్యయనంలో వెల్లడి**

**హైదరాబాద్,, తెలంగాణ దిశ :** ఐటీ ఉద్యోగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తెచ్చిన గుణాత్మక మార్పులకు అనుగుణంగా ఇంజినీర్ల మైండ్‌సెట్ మారుతున్నది. దీంతో ఏఐ స్కిల్స్ నేర్చుకోవడంపై ఫోకస్ చేసినట్టు తాజా అధ్యయనం వెల్లడించింది. దేశంలో 67% మంది ఇంజినీర్లు ఏఐ స్కిల్స్ నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తాజా సర్వే పేర్కొన్నది. 'ఎడ్‌టెక్ ఫర్మ్ గ్రేట్ లెర్నింగ్' తాజా అధ్యయనం వివరాలు వెల్లడించింది. ప్రతి 10 మంది ఇంజినీర్లలో 8 మంది ఏఐ స్కిల్స్ నేర్చుకోవడంపై దృష్టి సారించినట్టు పేర్కొన్నది. 'ఇంజినీర్స్ డే'ను పురస్కరించుకుని ఈ రిపోర్టును సదరు సంస్థ రిలీజ్ చేసింది. టెక్నాలజీలో వేగంగా చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా కెరీర్‌ను తీర్చుదిద్దుకునేందుకు యువత మొగ్గు చూపుతున్నట్టు రిపోర్టు స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో 85% మంది ఇంజినీర్లు 2026 నాటికి ఏఐ స్కిల్స్ నేర్చుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నట్టు పేర్కొన్నది. ఇంజినీర్లు ప్రస్తుతం నేర్చుకోవాలనుకుంటున్న టాప్ లిస్టులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మిషన్ లెర్నింగ్(ఎంఎల్) మొదటి స్థానంలో ఉన్నట్టు రిపోర్టు తెలిపింది. ఇందులో జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ, పైథాన్ ప్రోగ్రామింగ్, నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్(ఎన్ఎల్పీ)కు డిమాండ్ ఉండగా.. వీటిలో నైపుణ్యం సాధించే ఇంజినీర్లు కసరత్తు చేస్తున్నట్టు అధ్యయనం పేర్కొన్నది. ఏఐ స్కిల్స్ ఉంటే ఉజ్వల భవిష్యత్తు: స్కిల్స్ పెంపొందించుకోవడం ద్వారా కెరీర్‌లో ఎదుగుదల(45%), ఆర్థికాభివృద్ధి(20%), ప్రమోషన్లు(12%) కొత్త ఉద్యోగ అవకాశాలు(12%) చోటు చేసుకుంటున్నట్టు అధ్యయనం వెల్లడించింది. నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా స్కిల్స్‌లో వెనకబాటు(11%) తగ్గుతున్నట్టు తెలిపింది. అయితే స్కిల్స్ పెంపొందించుకునేందుకు 66% మంది ఇంజినీర్లు షార్ట్ టర్మ్ కోచింగ్ వైపు ఆసక్తి చూపుతున్నట్టు తెలిపింది. కేవలం 5% మంది ఏడాదికిపైగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందుతున్నట్టు అధ్యయనం వెల్లడించింది. అనేక మంది ఇంజినీర్లు మన దేశంతోపాటు అంతర్జాతీయ యూనివర్సిటీల నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందేందుకు ఆసక్తి కనబరస్తున్నట్టు తెలిపింది. ఈ మార్పు ఐటీ రంగంలో స్కిల్స్‌కు ఉన్న ప్రాముఖ్యతను స్పష్టంచేస్తున్నది. ఇక ఏఐతో వచ్చిన మార్పులతో దేశంలో 85% మంది ఇంజినీర్లు ఈ ఏడాది ఉద్యోగాలు మారినట్టు అధ్యయనం వెల్లడించింది. ఇందులో 33% మంది వర్క్‌లైఫ్‌ను బ్యాలెన్స్ చేసేందుకు జాబ్ మారగా, ఉద్యోగ భద్రత కోసం 18% మంది, కెరీర్‌లో వెనకబడొద్దని మరో 14% మంది ఉద్యోగం మారినట్టు పేర్కొన్నది. అయితే కేవలం డిగ్రీలు, కోర్సుల సర్టిఫికెట్ల ఆధారంగా కాకుండా.. ఏఐపై ఎవరు పట్టు సాధిస్తారో వారికే ఉద్యోగ అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయని, వారికే తొందరగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ఐటీ రంగ నిపుణులు చెబుతున్నారు. ఏఐ టెక్నాలజీని నేర్చుకున్న వారికి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు ఉంటాయని వారంటున్నారు.

జాబ్ చేస్తున్న వారు సైతం ఏఐలో స్కిల్స్ నేర్చుకోవాలి: ఇప్పటికే ఐటీ ఉద్యోగాలు చేస్తున్నవారు ఏఐలో నైపుణ్యాలు పెంచుకోవాలి. గూగుల్ సైతం తమ కంపెనీలో ఉద్యోగులకు ఏఐ నేర్చుకోవాలని తాజాగా ఆదేశాలు జారీచేసింది. భవిష్యత్తులో ఏఐలో స్కిల్స్ ఉన్న వారికే మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ఏఐతో వస్తున్న మార్పులకు అనుగుణంగానే ప్రభుత్వాలు ఏఐ సిటీలు నిర్మిస్తున్నాయి. కేవలం ఐటీ అని కాకుండా మిగతా రంగాలపై కూడా భవిష్యత్తులో ఏఐ ప్రభావం ఉంటుంది. అయితే ఇప్పుడే ఏఐ కారణంగా ఎంత మంది ఉద్యోగాలు పోతాయని చెప్పలేం. ఏఐలో చాలా అడ్వాన్స్‌డ్ టూల్స్ వచ్చాయి. మనం ఫోన్‌లో వాయిస్ రికార్డు చేస్తుండగానే.. అక్షరాలు టైప్ అయ్యే టెక్నాలజీ సైతం వచ్చింది. అందుకే ఏఐ కారణంగా అన్ని రంగాల్లో మార్పులు వస్తున్నాయి.

# స్పీడ్ పోస్టు సర్వీస్‌లో పెను మార్పులు

పోస్టాఫీసు స్పీడ్ పోస్టు సర్వీస్ లో పెను మార్పులు తీసుకొచ్చింది. సర్వీస్ ఛార్జీలను పెంచింది. డెలివరీ విధానంలో కూడా మార్పులు చేసింది. ఓటీపీ, ఎస్ఎంఎస్ ద్వారా డెలివరీ చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోనుంది. ఈ మార్పులు అక్టోబర్ 1నుంచి అమలులోకి రానున్నాయి. పోస్టల్ డిపార్ట్ మెంట్ 1986లో స్పీడ్ పోస్ట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. స్పీడ్ పోస్టు ద్వారా అందించే లెటర్లు, ఇతర సమాచారం పత్రాలును అందించడంలో కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టినట్లు పోస్టల శాఖ ప్రకటించింది. ప్రైవేట్ కొరియర్ కంపెనీలకు ధీటుగా పోస్టల్ డిపార్ట్ మెంట్ తన సేవలను అందిస్తోంది.అందులో భాగంగా స్పీడ్ పోస్ట్ టారిఫ్‌లను చివరిసారిగా 2012 లో సవరించారు. తాజాగా పెరుగుతున్న ఖర్చులు, నిర్వహన భారం నుంచి వెసులుబాటు పొందేందుకు కొత్తగా సర్వీస్ ఛార్జీలను సవరించింది. స్పీడ్ పోస్ట్ (పత్రాలు/పార్శిల్‌లు)
కోసం రిజిస్ట్రేషన్ అందుబాటులోకి తెచ్చారు. చిరునామాదారునికి లేదా వారి అధీకృత ప్రతినిధికి మాత్రమే డెలివరీ చేయనున్నారు. చిరునామాదారులు ఓటీపీని ధృవీకరించిన తర్వాత మాత్రమే స్పీడ్ పోస్టును డెలివరీ చేస్తారు. విద్యార్థులకు టారిఫ్‌పై10శాతం మినహాయింపు ఇవ్వనున్నారు. ఎస్ఎంఎస్ ద్వారా వినియోగదారులు డెలివరీ సంబంధిత సమాచారాన్ని చేరవేయనున్నారు. వినియోగదారులకు ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం కూడా అందించనున్నారు. రియల్ టైమ్ డెలివరీ అప్‌డేట్‌ను కూడా తెలుసుకోవచ్చు.

**కొత్త టారిఫ్ రేట్లు..** :పోస్టల్ శాఖ స్పీడ్ పోస్ట్ ఛార్జీలను సవరించింది.




1-50 గ్రాముల వరకు ఉన్న వస్తువులకు లోకల్ అయితే రూ.19, 2వేల కిలోమీటర్ల వరకు రూ.47 చొప్పునా వసూలు చేస్తారు. 51-250 గ్రాముల బరువున్న వస్తువులకు లోకల్ అయితే రూ.24. 200 కిలోమీటర్లకు వరకు రూ.59. 201-500 కిలోమీటర్ల వరకు రూ. 63. అలాగే 501-1000 కిలోమీటర్ల వరకు రూ.68. 1001-2 వేల కిలోమీటర్ల దూరం ఉంటే రూ.72 చొప్పునా చెల్లించాలి. 2వేల కిలోమీటర్ల పైన దూరం ఉంటే రూ.77 చొప్పునా చెల్లించాలి. 251-500 గ్రాముల వరకు బరువున్న వస్తువులకు స్థానిక(లోకల్)కు రూ.28. అలాగే 200 కిలోమీటర్ల వరకు రూ.70. 201- 500 కిలోమీటర్ల వరకు రూ.75. 501- 1000 కిలోమీటర్ల వరకు రూ.82 చొప్పునా వసూలు చేస్తారు. అలాగే రూ.1001- 2 వేల కిలోమీటర్ల దూరాలకు రూ. 86. 2వేల కిలోమీరట్ల కంటే ఎక్కువ దూరం ఉంటే రూ.93 చొప్పున ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అదనంగా జీఎస్టీ వసూలు చేయనున్నారు.

# సమస్యల పరిష్కారంలో రైతు కమిషన్ క్రియాశీలక పాత్ర

రాష్ట్ర రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో రైతు కమిషన్ విజయవంతం అయింది. రైతును రాజు చేయాలనే సంకల్పంతో నిత్యం రైతన్నలతో సమావేశాలు నిర్వహిస్తూ రేవంత్ సర్కార్ కు నివేదికలు ఇస్తుంది. ఈ పరంపరలో సాగునీటి సంఘాల ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషిస్తున్నది. రాష్ట్రంలో చాలా చెరువులు, కుంటలు రియల్ ఎస్టేట్ మాఫియా చేతుల్లో కబ్జాకు గురవుతున్నాయి. కొందరు అక్రమార్కులు వెంచర్లు వేసి అడ్డగోలుగా అమ్ముకుంటున్నారు. చెరువుల పరిరక్షణ బాధ్యతను గత ప్రభుత్వం సక్రమంగా చేపట్టలేదనే అపవాదు ఉన్నది. పైగా చెరువులను అభివృద్ధి చేయకపోవడంతో భూగర్భజలాలూ దెబ్బతిన్నాయి. దీంతో గ్రామాల్లో ఉన్న చెరువుల రక్షణ, భూగర్భజలాలను కాపాడేందుకు నీటి సంఘాలు అవసరమని రైతు కమిషన్ సర్కారు దృష్టికి తీసుకెళ్లింది. త్వరలో సాగునీటి సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుంది. సంబంధిత ప్రక్రియపై కసరత్తు జరుగుతున్నది.

**గతంలో క్రియాశీలక పాత్ర**

సాగునీటి నిర్వహణలో ఈ సంఘాల గతంలో ఎంతో క్రియాశీలక పాత్ర పోషించాయి. అందరికీ సమానంగా నీరు అందేలా చూడటం, నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా నీటి వృథాను తగ్గించడం, కాల్వల శుభ్రంగా ఉంచడం, వాటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించడం, నీటి నాణ్యతను కాపాడడానికి చర్యలు తీసుకోవడం, నీటి వినియోగంలో రైతుల మధ్య సహకారాన్ని పెంపొందించడం సాగునీటి సంఘాల ప్రధాన విధులుగా ఉండేవి. గతంలో సాగునీటి సంఘాలు ఘనమైన పాత్ర పోషించాయి. వాటికి పూర్వ వైభవం తీసుకు రావాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి నివేదించింది.

**రైతులకు దన్నుగా కమిషన్..**

ములుగు జిల్లాలో గిరిజన రైతులకు జరిగిన అన్యాయంపై కంపెనీల ప్రతినిధులు, మధ్యదళారులతో చర్చలు జరిపి సీడ్ కంపెనీల నుంచి రైతు కమిషన్ రూ.4 కోట్ల పరిహారం ఇప్పించింది. గద్వాలలో పత్తి, సూర్యాపేటలో వరి, ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న విత్తనోత్పత్తి రైతులకు నష్టపరిహారం ఇప్పించింది. ఈ క్రమంలోనే రేవంత్?సర్కారు నకిలీ విత్తన తయారీదారుల భరతం పట్టేందుకు విత్తన చట్టం రూపకల్పన కు శ్రీకారం చుట్టింది. ఇతర రాష్ట్రాల్లోని చట్టాలను పరిశీలించడం తో పాటు రైతు సంఘాలు, రైతులతో సమావేశమై నివేదిక సిద్ధం చేసింది. ప్రభుత్వానికి రేపోమాపో ఆ నివేదిక ఇవ్వనుంది. అలాగే మనీ ల్యాండరింగ్ చట్టాన్ని తీసుకు వచ్చి రైతులకు అధిక వడ్డీ నుండి ఉపశమనం కలిగించాలని భావిస్తున్నది. వ్యవసాయ శాఖకు వెళ్లాల్సిన రైతులు కమిషన్?వెళ్లి తమ సమస్యలను వినవించుకుంటున్నారు. రోజుకు వందలాది మంది అన్నదాతలు



వస్తే ఓపికతో కమిషన్?సభ్యులు భవానీరెడ్డి, సునీల్, రాములు నాయక్, వెంకన్న యాదవ్, గంగాధర్, గోపాల్?రెడ్డి, ఏవీఎన్?రెడ్డి సమస్యలకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

**ఆదర్శ రైతు వ్యవస్థ..**

పోడు పట్టాలు కలిగిన రైతులకు పంట రుణాలు ఇచ్చేలా రైతు కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేసింది. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన రైతులకు పోడు పట్టాలు ఉన్నాయి. కానీ వివిధ కారణాలతో గిరిజన రైతులు పంట రుణాలు పొందలేకపోతున్నారు. బ్యాంకర్లు సైతం లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఈ విషయం కమిషన్ దృష్టికి రావడంతో ఐటీడీఏ, గిరిజన సంక్షేమశాఖ, బ్యాంకర్లు, ఫారెస్ట్ అధికారులు, గిరిజన రైతులతో సమావేశం నిర్వహించారు.

గిరిజన రైతులకు పోడు పట్టాలు ఉంటే తప్పనిసరిగా పంట రుణాలు ఇచ్చేలా చూడాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ విషయంలో చొరవ తీసుకొని పోడు పట్టాలు ఉన్న గిరిజన రైతులకు పంట రుణాలు ఇచ్చేలా చర్యలు చేపట్టింది. దసరా తర్వాత ఈ ప్రక్రియ అమల్లోకి రానుంది. ఇక రాష్ట్రంలో ఆదర్శ రైతు వ్యవస్థను తిరిగి తీసుకురావాలని రైతు కమిషన్ ప్రభుత్వాన్ని కోరింది. దీంతో పాటు మరికొన్ని అంశాలపైనా ప్రభుత్వానికి సూచించింది. వాటిని పరిశీలించి ఆమోదించే పనిలో రేవంత్ సర్కార్ నిమగ్నమైంది. రైతు కమిషన్ ప్రతిపాదనలు అమలు జరిగితే రాష్ట్రంలో రైతన్నలకు మరింత మేలు జరగనుంది.

# బ్రహ్మోస్ కంటే భీకరరంరణ 'ధ్వని'



రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధిస్తున్న భారత్.. అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫైటర్ జెట్లు, డ్రోన్ల ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణి ప్రయోగాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ 'ధ్వని' పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని డీఆర్‌డీఓ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దడ పుట్టించిన బ్రహ్మోస్ కంటే ఈ క్షిపణులు భీకరంగా పనిచేస్తాయని అంచనా.అత్యంత వేగంగా ప్రయాణిస్తూ సుదూర లక్ష్యాలను నిమిషాల్లో ఛేదించగల సామర్థ్యం హెచ్‌జీవీల సొంతం. శబ్ద వేగానికి ఐదారు రెట్ల కంటే అధిక వేగంతో ఈ క్షిపణులు ప్రయాణించగలవు. డీఆర్‌డీఓ సిద్ధం చేస్తోన్న హెచ్‌జీవీ సుమారు గంటకు 7వేలకుపైగా కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లేలా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

1500 నుంచి 2వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదని అంచనా. వేగంతో పాటు దిశను మార్చుకునే సామర్థ్యం ఉండడంతో శత్రుదేశాల గగనతల రక్షణ వ్యవస్థలకు స్పందించే సమయం కూడా ఇవ్వదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణులకు భిన్నంగా ఈ నూతన గ్లైడ్ వెహికల్ ఉంటుంది. రాకెట్ సాయంతో అత్యంత ఎత్తుకు వెళ్లి.. అక్కడ నుంచి విడిపోయి హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యంవైపు దూసుకెళ్తుంది. శత్రువుల గగనతల నిరోధక వ్యవస్థలకు చిక్కకుండా లక్ష్యాలను ఛేదించే సామర్థ్యమున్న ఈ హెచ్‌జీవీ పరీక్షలను డీఆర్‌డీఓ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, థర్మల్ మేనేజిమెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు, గైడెన్స్ వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయి, వైమానిక పరీక్షలు చేసింది. ఈ ఏడాది చివరి నాటికి 'ధ్వని' పూర్తి స్థాయి పరీక్షలు జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## జీఎస్టీ 2.0 ఎఫెక్ట్.. కలిసొచ్చిన నవరాత్రి: అమ్మకాల్లో అరుదైన రికార్డ్!

భారతదేశంలో ప్రతి సంవత్సరం పండుగ సీజన్‌లో వాహన విక్రయాలు కొంత పెరుగుతాయి. అయితే ఈ సారి మాత్రం వెహికల్ సేల్స్ ఊహకందని రీతిలో గణనీయంగా పెరిగాయి. దీనికి కారణం మోదీ ప్రభుత్వం అమలుచేసిన జీఎస్టీ 2.0 అని తెలుస్తోంది. కొత్త జీఎస్టీ సంస్కరణల కారణంగా.. కార్లు, బైకులు ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో సేల్స్ భారీగా పెరిగాయి. ఏ రంగం ఎలా ఉన్నా.. ఆటోమొబైల్ రంగానికి మాత్రం పండుగ సీజన్ బాగా కలిసొచ్చింది. మారుతి సుజుకి నవరాత్రి అమ్మకాలు.. గత సంవత్సరం కంటే రెట్టింపు అయ్యాయి. నవరాత్రి మొదటి ఎనిమిది రోజుల్లో 1.65 లక్షల వాహనాలను కంపెనీ డెలివరీ చేసింది. మొదటి రోజు 30,000 కార్లను డెలివరీ చేసి అమ్మకాల్లో అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. సంస్థ మొత్తం బుకింగ్‌లు 1.50 లక్షలుగా నివేదించింది. ఈ సంఖ్య రెండు లక్షలకు చేరుకుంటుందని కంపెనీ భావిస్తోంది. గత ఏడాది ఇదే సమయంలో సంస్థ 85,000 వాహనాలను విక్రయించింది. దీన్నిబట్టి చూస్తే.. మారుతి సుజుకి సేల్స్ ఏ స్థాయిలో పెరిగాయో స్పష్టంగా అర్థమవుతోంది. ఇక దేశీయ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా కూడా ఫెస్టివల్ సీజన్‌లో 60 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ ఎక్స్‌యూవీ700, స్కార్పియో ఎన్ వంటి కార్లను ఎక్కువ సంఖ్యలో విక్రయించింది. ఆల్ట్రోజ్, పంచ్, నెక్సాన్, టియాగో వంటి మోడళ్లకు డిమాండ్ పెరగడంతో టాటా మోటార్స్ 50,000 వాహనాలను విక్రయించింది. హ్యుందాయ్ క్రెటా, వెన్యూలకు డిమాండ్ పెరగడంతో..ఈ ఎస్‌యూవీల వాటా మొత్తం అమ్మకాలలో 72 శాతానికి పైగా పెరిగింది. ఇక టూ వీలర్స్ విషయానికి వస్తే.. హీరో మోటోకార్ప్ ముందు వరుసలో నిలిచింది. అంటే ఈ బ్రాండ్ అమ్మకాలు భారీగా పెరిగాయి. కంపెనీ షోరూమ్‌ల వద్ద రద్దీ ఈ నవరాత్రిలో రెట్టింపు అయ్యింది. కమ్యూటర్ విభాగంలోని బైకుల సేల్స్ గణనీయంగా పెరిగాయి. బజాజ్ ఆటో కూడా బలమైన అమ్మకాలను నమోదు చేసింది. ఆటోమొబైల్ రంగం పక్కన పెడితే.. ఎలక్ట్రానిక్స్ రంగం కూడా మంచి పురోగతిని సాధించింది. హైయర్ అమ్మకాలు 85 శాతం పెరిగాయి. ఈ కంపెనీ తన దీపావళి స్టాక్ అయిన.. 85 ఇంచెస్, 100 ఇంచెస్ టీవీలను దాదాపుగా విక్రయించేసింది. అంతే కాకుండా ఈ సంస్థ రోజుకు 300-350 యూనిట్ల 65 ఇంచెస్ టీవీలను సేల్ చేసింది.భారతదేశంలోని అతిపెద్ద రిటైలర్ అయిన రిలయన్స్ రిటైల్ అమ్మకాలు.. గత సంవత్సరం నవరాత్రి కంటే 20-25 శాతం పెరిగాయి. పెద్ద స్క్రీన్ టీవీలు, స్మార్ట్‌ఫోన్‌లు, ఫ్యాషన్ వంటి సేల్స్ అమాంతం పెరిగాయి. ఇదే సమయంలో ఎలక్ట్రానిక్స్ రిటైల్ చైన్ 'విజయ్ సేల్స్' అమ్మకాలు 20 శాతం కంటే ఎక్కువ వృద్ధి చెందాయి.




# ఆధార్ అప్‌డేట్ చేసుకునే వాళ్లకు బ్యాడ్ న్యూస్.. పెరిగిన సర్వీస్ ఛార్జెస్

నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మనం ఎప్పటికప్పుడు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది.ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆధార్ అప్ డేట్ సర్వీసు ఛార్జీలను ఉడాయ్ తాజాగా సవరించింది. పెరిగిన ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి సెప్టెంబర్ 30, 2028 వరకు చెల్లుబాటు అవుతాయి. సర్వీసును బట్టి ఛార్జీస్‌లో మార్పులు ఉంటాయి. ఉడాయ్ సవరించిన ఆ సర్వీసు ఛార్జీలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. డెమోగ్రాఫిక్ అప్‌డేట్స్.. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ వివరాల అప్‌డేట్‌కు రూ. 75 ఖర్చవుతుంది. గతంలో ఇది రూ. 50గా ఉండేది. బయోమెట్రిక్ అప్‌డేట్.. ఫింగర్ ప్రింట్, ఐరిస్, ఫోటో వంటివి అప్ డేట్ చేసుకోవాలంటే ఇకపై రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ ఇది రూ.100గా ఉండేది. ఇది 2028 అక్టోబర్ 1 తర్వాత రూ.150కి పెరగనుంది. మై ఆధార్ పోర్టల్ ద్వారా డాక్యుమెంట్ అప్‌డేట్ జూన్ 14, 2026 వరకు ఉ




చితంగా చేసుకోవచ్చు. అదే నమోదు కేంద్రాల్లో అయితే రూ.75 ఖర్చవుతుంది. గతంలో ఇది రూ.50 గా ఉండేది. అలాగే ఆధార్ ప్రింటవుట్ పొందడానికి రూ. 40 ఖర్చవుతుంది. 5 నుంచి 7 ఏళ్ల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్‌ను ఉచితంగా చేసుకోవచ్చు. ఆ పైన 15 నుంచి 17 ఏళ్ల పిల్లలకు ఒకసారి ఫ్రీ. 7 నుంచి15 సంవత్సరాల వయస్సు పిల్లలకు సాధారణంగా రూ. 125 వసూలు చేస్తారు. కానీ, ఈ ఛార్జీని సెప్టెంబర్ 30, 2026 వరకు మాఫీ చేశారు. హోమ్ సర్వీస్.. ఆధార్ సెంటర్లకు వెళ్లలేని వారు ఇంటి వద్దే ఆ సేవలు పొందొచ్చు. అయితే, హోమ్ సర్వీస్‌కు రూ. 700 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఛార్జీ కేవలం ఇంటికొచ్చి సర్వీస్ అందిస్తున్నందుకు మాత్రమే. డెమోగ్రాఫిక్, బయోమెట్రిక్ అప్‌డేట్స్‌కు సెపరేట్‌గా ఛార్జెస్ ఉంటాయి.

# చరిత్ర సృష్టించిన ఎలాన్ మస్క్.. 500 బిలియన్ డాలర్ల సంపద కలిగిన తొలి వ్యక్తిగా ఘనత..!

టెస్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (%జజుూ%) ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. ప్రపంచంలో 500 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన మొదటి వ్యక్తిగా నిలిచారు. కానీ, ప్రస్తుతం పుంజుకుంటున్నాయి. మస్క్ వ్యాపారంపై మళ్లీ దృష్టి పెట్టడం ప్రారంభించడంతో పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరిగింది. టెస్లా డైరెక్టర్ల బోర్డు చైర్మన్ రాబిన్ డెన్‌హోమ్ గత నెలలో మస్క్ ఇప్పుడు కంపెనీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలిపారు. కొన్ని నెలలు వైట్ హౌస్ సంబంధిత పనుల్లో బిజీగా గడిపిన విషయం తెలిసిందే.టెస్లా షేర్లలో పెరుగుదల, ఇతర టెక్ కంపెనీల విలువల పెరుగుతున్న వేగంగా కారణంగా ఆయన ఈ ఘనతను సాధించాడు. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం.. బుధవారం సాయంత్రం 4.15 నాటికి మస్క్ సంపద 500.1 బిలియన్లకు చేరింది. మస్క్ సంపదలో ఎక్కువ భాగం టెస్లాదే. సెప్టెంబర్ 15 నాటికి టెస్లా షేర్లలో 12.4 శాతానికి పైగా వాటా మస్క్‌కి ఉన్నది. ఈ సంవత్సరం ఇప్పటివరకు టెస్లా షేర్లు 14 శాతానికిపైగా పెరిగాయి. బుధవారం మరో 3.3 శాతం పెరగడంతో ఒకేరోజు మస్క్ సంపదకు 6 బిలియన్లకుపైగా వృద్ధి చెందింది.వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలో టెస్లా షేర్లు దారుణంగా పడిపోయాయి. కానీ, ప్రస్తుతం పుంజుకుంటున్నాయి. మస్క్ వ్యాపారంపై మళ్లీ దృష్టి పెట్టడం ప్రారంభించడంతో పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరిగింది. టెస్లా డైరెక్టర్ల బోర్డు చైర్మన్ రాబిన్ డెన్‌హోమ్ గత నెలలో మస్క్ ఇప్పుడు కంపెనీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలిపారు. కొన్ని నెలలు వైట్ హౌస్ సంబంధిత పనుల్లో బిజీగా గడిపిన విషయం తెలిసిందే. మస్క్ దాదాపు బిలియన్ డాలర్ల విలువైన టెస్లా షేర్లను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది టెస్లా భవిష్యత్తుపై బలమైన విశ్వాసాన్ని చూపించింది.



కంపెనీ సాంప్రదాయ కార్ల తయారీదారుని దాటి ముందుకు సాగడానికి ఏఐ, రోబోటిక్స్ ప్రపంచంలో ప్రధాన శక్తిగా మారడానికి కృషి చేస్తోంది. ఫోర్బ్స్ లెక్కల ప్రకారం రెండో బిలియనీర్‌గా ఒరాకిల్ కోఫౌండర్ లార్రీ ఎలిసన్ నిలిచారు. ఆయన నికర విలువ 351.5 బిలియన్ డాలర్లు.

## సిట్రోయెన్ కొత్త కారు ధర ఎంతంటే...?




సిట్రోయెన్ ఇండియా.. దేశీయ మార్కెట్లో 'ఎయిర్‌క్రాస్ ఎక్స్' లాంచ్ చేసింది. ఈ కారు ధరలు రూ. 8.29 లక్షల నుంచి ప్రారంభమై రూ. 13.69 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉన్నాయి. కంపెనీ ఈ లేటెస్ట్ మోడల్ కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు త్వరలోనే ప్రారంభమవుతాయి.కొత్త డీప్ ఫారెస్ట్ గ్రీన్ రంగులో కనిపించే ఈ కొత్త సిట్రోయెన్ ఎయిర్‌క్రాస్ ఎక్స్.. ఎంట్రీ %ఞ% పుష్ స్టార్ట్ బటన్, క్రూయిజ్ కంట్రోల్, స్పీడ్ లిమిటర్, ఆటో ఐఆర్వీఎం, ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, వెంటిలేటెడ్ సీట్లు, 360-డిగ్రీ కెమెరా వంటి వాటితో పాటు 10.25 ఇంచెస్ ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లే, 7 ఇంచెస్ డిజిటల్ ఇన్స్టుమెంట్ క్లస్టర్ కూడా పొందుతుంది.లేటెస్ట్ డిజైన్, ఫీచర్స్ కలిగిన ఈ ఫ్రెంచ్ బ్రాండ్ కారు.. సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్ సాధించిందిఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్ విత్ ఈబీడీ, రియర్ పార్కింగ్ సెన్సార్లు మొదలైన సేఫ్టీ ఫీచర్స్ ఈ కారులో ఉన్నాయి.ఇంజిన్ విషయానికి వస్తే.. కొత్త సిట్రోయెన్ ఎయిర్‌క్రాస్ ఎక్స్ 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ %ఞ% 1.2-లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్స్ ఉన్నాయి. మొదటి ఇంజిన్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఎంపికను మాత్రమే పొందుతుంది. రెండోది మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో పాటు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది.

## డ్రైవర్ అవసరం లేని ఆటో ధర ఎంతో తెలుసా?

ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీదారు ఒమేగా సీకి మొబిలిటీ .. భారతదేశంలో తన మొట్టమొదటి అటానమస్ ఎలక్ట్రిక్ ఆటో-రిక్షాను లాంచ్ చేసింది. కంపెనీ దీనికి 'స్వయంగతి' అని పేరు పెట్టింది. ఇది ప్యాసింజర్ వెర్షన్, కార్గో వెర్షన్ అనే రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. వీటి ధరలు వరుసగా రూ.4 లక్షలు, రూ. 4.15 లక్షలు (ఎక్స్ షోరూమ్).ఒమేగా సీకి మొబిలిటీ.. ఈ సరికొత్త అటానమస్ ఎలక్ట్రిక్ ఆటో-రిక్షా కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు వెంటనే ప్రారంభమవుతాయి. ఇది 10.3 కిలోవాట్ బ్యాటరీ ద్వారా 120 కిమీ రేంజ్ అందిస్తుంది. అయితే దీనికి కావలసిన ఛార్జింగ్ సదుపాయాల గురించి ఎలక్ట్రిక్ వాహన తయారీదారు ఇంకా ఎటువంటి సమాచారం అందించలేదు.స్వయంగతి ఒమేగా సీకి.. ఏఐ స్వయంప్రతిపత్తి వ్యవస్థను పొందుతుంది. ఈ సెటప్‌లో లి-డార్ టెక్నాలజీ, రిమోట్ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నాయి. ఇవన్నీ డ్రైవర్ అవసరం లేకుండానే.. ప్రీ-మ్యాప్ చేసిన మార్గాలను నావిగేట్ చేయడానికి వీలు కల్పిస్తాయి. కంపెనీ ఈ ఆటో రిక్షాను ఇప్పటికే టెస్ట్ చేసింది. రెండో దశలో కూడా టెస్ట్ చేయనున్నట్లు సమాచారం.విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీలలో ఈ ఎలక్ట్రిక్ రిక్షాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

# సినిమా..

## నవంబర్‌లో నారా వారింట పెళ్లి సందడి..



టాలీవుడ్‌లో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న టాలెంటెడ్ హీరోల్లో నారా రోహిత్ ఒకరు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడి సోదరుడి కుమారుడిగా సినీ ఇండస్ట్రీకి పరిచయమైన రోహిత్, కెరీర్ ప్రారంభంలోనే బాణం, ప్రతినిధి వంటి సినిమాలతో సీరియస్ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే కొన్ని వరుస ఫ్లాపులతో అతని కెరీర్ కాస్త డౌన్ అయ్యింది. దీంతో కొన్నేళ్లు గ్యాప్ తీసుకుని వెయిట్ లుక్ లో భారీ మార్పులు చేసుకున్నారు. రోహిత్, తాజాగా 'సుందరకాండ' అనే సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు రాగా, పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చిన ఈ సినిమా, రోహిత్‌కి మంచి బూస్టప్‌ని అందించింది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తూ రూపొందిన ఈ చిత్రం మంచి రెస్పాన్స్‌ను రాబట్టడంతో, రోహిత్ ప్రమోషన్స్‌లో ఫుల్ జోష్‌తో పాల్గొంటున్నారు. తాజాగా గుంటూరులో జరిగిన ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొన్న రోహిత్, అక్కడ గణేశుడిని దర్శించుకుని అభిమానులతో, మీడియాతో మాట్లాడారు. "ఇంత కాలం తర్వాత ఆడియెన్స్ నుంచి ఇలా స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాకు నమ్మకాన్ని కలిగిస్తోంది," అని చెప్పారు. ఈ సందర్భంగా రోహిత్ తన పెళ్లి గురించి కూడా ఓ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ మొదటి వారంలో నా పెళ్లి జరుగుతుంది అని అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే 'ప్రతినిధి 2' సినిమాలో హీరోయిన్‌గా నటించిన శిరీష (సిరి) తో రోహిత్‌కి నిశ్చితార్థం జరిగింది. అయితే, ఎప్పుడో వీరి వివాహం జరగాల్సి ఉండగా, రోహిత్ తండ్రి ఆకస్మికంగా మృతిచెందడంతో ఈ వేడుక వాయిదా పడింది. ఇప్పుడు మళ్లీ కొత్త షెడ్యూల్‌ను ఫిక్స్ చేశారని తెలుస్తోంది. సుందరకాండ తర్వాత తన తదుపరి సినిమాలు వేరే జోనర్స్, అన్ని వర్గాల ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ ఉంటాయని, త్వరలోనే వాటిపై అధికారిక ప్రకటన చేస్తానని కూడా రోహిత్ తెలిపారు. మొత్తానికి, "సుందరకాండ" సినిమా నారా రోహిత్ కెరీర్‌నే కాకుండా వ్యక్తిగత జీవితాన్నీ కొత్త దిశగా తీసుకెళ్తోంది.

## ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ..



ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభానటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకో లేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది.

2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది. ఈ సినిమా నాకు రెండో జీవితాన్ని ఇచ్చింది. ఒక దశలో నటిగా నేను సెట్ అవుతానా లేదా అనే డైలమాలో ఉన్నాను. కానీ 'సప్త సాగరాలు దాటి' వల్ల నా జీవితం మారిపోయింది," అని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పింది.రుక్మిణీ వసంత్ తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయినప్పటికీ, రుక్మిణీకి అవకాశాలు మాత్రం తగ్గలేదు.ఈ బ్యూటీ ఇప్పుడు ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా నటిస్తోంది. కొద్ది రోజులుగా ఈ విషయంకి సంబంధించి ప్రచారాలు జరుగుతుండగా, తాజాగా ఈ విషయాన్ని మదరాసి చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ కన్‌ఫాం చేశారు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ చిత్రానికి ఆమె రూ. 1.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటోందన్న టాక్ ఫిలింనగర్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండడం, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడంతో, ఆమె అడిగినంత రెమ్యునరేషన్‌కు మేకర్స్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాగా, తమిళ స్టార్ శివకార్తికేయన్ సరసన 'మదరాసి' అనే చిత్రంలో నటించిన రుక్మిణీ, కాంతార 2 చిత్రంలో కూడా నటిస్తుంది. అలానే టాక్సిక్‌లోను ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటిస్తుంది. చూస్తుంటే రానున్న రోజులలో ఈ ముద్దుగుమ్మ హవా ఓ రేంజ్‌లో ఉండనుందని అర్ధమవుతుంది.

## తల్లి మూవీ రీమేక్ చేస్తున్న జాన్వీ కపూర్..!



అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. అయితే ఈ అమ్మడికి ఇప్పటి వరకు ఒక్కపెద్ద హిట్ కూడా రాలేదు. సినిమాల కన్నా గ్లామర్ షోతోనే జాన్వీ ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. టాలీవుడ్‌కి దేవర చిత్రంతో ఎంట్రీ ఇవ్వగా, ఇప్పుడు రామ్ చరణ్‌తో పెద్ది అనే మూవీ చేస్తుంది. ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకుంది జాన్వీ కపూర్. మ రోవైపు తన తల్లి నటించిన చిత్రాన్ని జాన్వీ కపూర్ రీమేక్ చేయనుందట. ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. నాలుగు దశాబ్దాల క్రితం శ్రీదేవి హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ చిత్రం 'చాల్‌బాజ్' . 1989లో విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రం శ్రీదేవికి కెరీర్‌లో మైలురాయి అయ్యింది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో శ్రీదేవి ద్విపాత్రాభినయం చేయగా, ఆమెతో పాటు రజనీకాంత్, సన్నీ డియోల్ కీలక పాత్రల్లో నటించారు. కామెడీ, యాక్షన్, ఎమోషన్స్ అన్నీ కలగలసిన ఈ చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు అందుకుంది. ఈ సినిమా రీమేక్ పై పనులు మొదలైనట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. ఇందులో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నారని సోషల్ మీడియాలో కథనాలు ఊపందుకున్నాయి. ఈ ప్రాజెక్టు ఫైనల్ స్టేజ్‌లో ఉండగా, అధికారిక ప్రకటన ఈనెలాఖరులో వెలువడే అవకాశం ఉందని సమా చారం. తల్లి నటించిన చిత్రాల్లో తనకు 'ఛాల్‌బాజ్' మూవీనే ఇష్టమని పలు ఇంటర్వ్యూలలో చెప్పిన జాన్వీ, ఇప్పుడు అదే సినిమాలో నటించేఅ వకాశం రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని సన్నిహి తులు చెబుతున్నారు. అయితే, ఈ రీమేక్ కథలో మార్పులు చేస్తారా? మౌలి కంగా అదే ఫార్మాట్ కొనసాగుతుందా? దర్శకుడు ఎవరు? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. పాత తరానికి జ్ఞాపకాలని అందిస్తూ , కొత్త తరానికి నూతన అనుభూతి ఇచ్చేలా ఈ రీమేక్ ఉంటుందని అంచనాలు మొదలయ్యాయి. ఈ వార్తలపై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అనిల్ వర్కింగ్ స్టైల్ కి నయనతార ఫిదా...



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో మెగా మూవీకి సైన్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి 157 సినిమాలో చిరంజీవి సరసన నటిస్తుంది నయనతార. ఆల్రెడీ ఈ ఇద్దరు సైరా నరసింహారెడ్డిసినిమాలో కలిసి జత కట్టారు. ఆతర్వాత మళ్లీ అనిల్ రావిపూడి సినిమాకు పనిచేస్తున్నారు. ఐతే పెళ్లి తర్వాత నయనతార చాలా సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తుంది. ఇతర భాషల సినిమాలైతే మాక్సిమం కాదనేస్తుంది. కానీ చిరుతో సినిమా అది కూడా అనిల్ డైరెక్షన్ లో అనేసరికి ఆసక్తి చూపించింది. అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ ఎంట్రీతోనే నయనతార ఒక క్రేజీ వీడియోతో హాయ్ చెప్పింది. ఇక సినిమాలో ఆమె రోల్ కూడా క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. సినిమాలో చిరంజీవి పి.ఈ.టి మాస్టర్ గా కనిపిస్తాడట. నయన్‌పాత్ర గురించి డీటైల్స్ బయటకు రాలేదు. ఐతే అనిల్ వర్కింగ్ స్టైల్‌కి నయనతార ఫిదా అయ్యిందని టాక్. ఎందుకంటే అసలేమాత్రం మిస్ యూజ్ లేకుండా స్టార్ డేట్స్ ని వాడుతున్నాడట అనిల్‌రావిపూడి. అందుకే నయనతారకి కూడా అతను బాగా నచ్చేశాడట. అనిల్ రావిపూడితో పనిచేసిన ఎవరైనా ఈ మాటే చెబుతారు. నయనతార తెలుగు సినిమా చేయాలనుకోవడమే షాకింగ్ థింగ్ అయితే.. సినిమా అనుకున్న విధంగా చక చకా కానివ్వడం చూసి ఆమె సర్ ప్రైజ్ అవుతుందట. స్టార్స్ ని డేట్స్ అడిగి.. దానికి ఒకటి రెండు రోజులు అదనంగా తీసుకునే డైరెక్టర్స్ ని చూశాం కానీ అనిల్ ఇచ్చిన స్టార్ డేట్స్ కి రెండు రోజుల ముందే షెడ్యూల్ పూర్తి చేస్తాడట. అందుకే అతని గురించి అందరు పాజిటివ్ గా చెప్పుకుం టున్నారు. నయనతార కూడా ఇంప్రెస్ అయ్యింది అంటే ఆమెను మళ్లీ మళ్లీ తన సినిమాల్లో తీసుకునే ఛాన్స్ ఉంటుంది.

## ఎంత హైటున్న హీరో అయినా ఒకే!



టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపో యింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఇటీవలే సింగిల్ తో తెలుగులోనూ లాంచ్ అయింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. కేతిక పాత్ర కంటే ఇవానా పాత్రకే మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ ఛాన్స్ అందు కుందనే ప్రచారం జరుగుతోంది. సక్సెస్ పరంగా ఇవానా ట్రాక్ బాగుంది. కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ పాజిటివ్ గానే కనిపి స్తుంది. యూత్ లోనూ క్రేజీ బ్యూటీ గా వైరల్ అవుతోంది. -సింగిల్- తర్వాత తెలుగులో ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఇవానా వయసు విషయానికి వస్తే అమ్మడికి 25 ఏళ్లు. అంటే స్టార్ హీరోలందరితో నటించే వయసే. 20 ఏళ్ల నటే 50-40 ఏళ్ల వయసున్న హీరోలతో రొమాన్స్ చేస్తున్నారు. కాబట్టి ఇవానికి వయసు అడ్డంది కాదు.

## కిచ్చా సుదీప్ యాక్షన్ థ్రిల్లర్..

## గ్లింప్స్‌తో పెరిగిన అంచనాలు




కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఈగ చిత్రంలో విలన్‌గా నటించి అశేష ప్రేక్షకాదరణ పొందాడు. సెప్టెంబర్ 1న కిచ్చా సుదీప్ 51వ వసంతంలోకి అడుగు పెట్టగా, ఆయనకి అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షల వెల్లువెత్తాయి. తెలుగు ప్రేక్షకులకు 'ఈగ' సినిమాతో విలన్‌గా పరిచ యమైనప్పటికీ, ఆ తర్వాత హీరోగా కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు సుదీప్. ప్రస్తుతం వరుససినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న 47వ సినిమా నుంచి ఒక ప్రత్యేక గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. గ్లింప్స్‌తో పాటు సినిమా టైటిల్‌ను కూడా ప్రకటించారు. మార్క్ అనే టైటిల్‌ని ఫిక్స్ చేయగా, సుదీప్ పుట్టినరోజును పురస్కరించుకుని గ్లింప్స్ విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.విజయ కార్తికేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సెంధిల్ త్యాగరాజన్ - అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన గ్లింప్స్‌లో సుదీప్ పాత్రను ఒక్కో లక్షణంతో పరిచయం చేశారు. మ్యాడ్, యాటిట్యూడ్, రూత్‌లెస్, కింగ్ అని చెబుతూ చివర్లో అతని పాత్రకు అసలైన పేరు అజయ్ మార్కండేయ అని చూపించి, ఆ పేరులోని అక్షరాలను ఆధారంగా తీసుకుని టైటిల్‌ను '%హీూ=ఖ%' గా ఖరారు చేశారు. వీడియోలో సుదీప్ పవర్‌ఫుల్ లుక్‌తో కనిపించగా, విలన్స్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే మాస్ క్యారెక్టర్‌గా కనిపించారు. ఇది పూర్తిగా యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. పుట్టినరోజున ఇలా తన సినిమా నుంచి కీలక అప్డేట్ ఇవ్వడం ద్వారా సుదీప్ అభిమానులకు ఓ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చినట్టే అయింది. మరి ఈ సినిమా సుదీప్ కెరీర్‌లో మరో హిట్గా నిలుస్తుందా లేదా అనేది వేచి చూడాలి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ దాదాపు 60% పూర్తవగా.. అక్టోబర్ నాటికి మొత్తం పూర్తి చేయాలని నిర్ణయిం చుకున్నట్లు సుదీప్ తెలిపారు. క్రిస్మస్ పండుగ కానుకగా ఈ చిత్రం థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్ తో పాటు 'బిల్లా రంగా బాషా' అనే మరో ప్రాజెక్ట్ కూడా చేస్తున్నారు .

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215